అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :33 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం- 05 - నవంబర్- 2025

## ఎర్రచందనం సాగుదారులకు జాతీయ జీవవైవిధ్య అథారిటీ నిధులు

ఏపీలోని 198 మంది రైతులకు
రూ. 3 కోట్లు విడుదల
నాలుగు జిల్లాల్లోని రైతులకు
ఆర్థిక ప్రయోజనం
రైతుకు రూ. 33,000 నుంచి రూ. 22
లక్షల వరకు సాయం
ఈసారి నిధుల పంపిణీలో ఆంధ్రా
యూనివర్సిటీకి కూడా లబ్ధి



## తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావం
బుధ, గురువారాల్లోనూ అక్కడక్కడ వర్ష సూచన
గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో నమోదైన వర్షపాతం



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో

### జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణుల అత్యుత్సాహం - నిబంధనలు ఉల్లంఘన



- పోలీసులతో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ వాగ్వాదం
- జగన్ కాన్వాయ్ వాహనాలు ఢీకొని పలువురికి స్వల్ప గాయాలు

అమరావతి : కృష్ణా జిల్లాలో జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ నేతలు అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. రైతుల్ని పరామర్శించేందుకు రోడ్డు మార్గంలో వెళ్తున్న సమయంలో పెనమలూరు నియోజకవర్గం గోశాలలో వైఎస్సార్సీపీ నేతలు నిబంధనలు లెక్కచేయకుండా డీజే ఏర్పాటు చేశారు. డీజేకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకుని, వాటిని తొలగించారు. మిగతా..2లో

## జగన్ హయాంలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..

- కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు మంత్రి అచ్చెన్నాయుడు.
- గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించారు.



అమరావతి, నవంబరు4 : కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు. కడప జిల్లాలో ఏమి జరుగుతోందో చూడని అవినాశ్‌కి.. ఇప్పుడు రైతులపై అంత ఆకస్మికంగా ప్రేమ ఎందుకు..? వచ్చిందని ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించి హెక్టార్‌కి రూ.50,000 చొప్పున అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. తమ ప్రభుత్వంలో రూ.104 కోట్ల 57లక్షల ఉల్లి రైతులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టినప్పుడు క్వింటాకు రూ.1200 వెచ్చించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్ నందు మిగతా..2లో

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...



- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కీ) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి


## 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏ విజయం సాధిస్తుంది

### నమో యాప్ ద్వారా మహిళలతో మాట్లాడిన ప్రధాని మోదీ



ఢిల్లీ : గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏకు విజయం అందించేలా బిహార్? ప్రజలు సిద్ధమయ్యారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జంగిల్? రాజ్?కు కారణమైన వారు ఘోరంగా ఓడిపోనున్నారని జోస్యం చెప్పారు. బిహార్? అభివృద్ధి బిహార్? తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనున్న వేళ నమో యాప్? ద్వారా మహిళలతో మాట్లాడారు. బిహార్?లో ఇద్దరు యువరాజులు తిరుగుతున్నారన్న ఆయన, ఢిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఏకంగా ఛాతీ మైయాను సైతం అవమానించారని దుయ్యబట్టారు. "నేను ఈ ఎన్నికలను చాలా దగ్గరి నుంచి పరిశీలిస్తున్నాను. ఇందులో ఎన్డీఏ భారీ మెజారిటీతో గెలుస్తుందని మాత్రం స్పష్టంగా చెప్పగలను. ఎన్డీఏ విజయం విషయంలో నాకు ఎలాంటి అనుమానం లేదు. గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏ విజయం సాధిస్తుంది. ఇప్పటికే బిహార్ ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారు. జంగిల్? రాజ్? సృష్టించిన వారు ఘోరంగా ఓడిపోతున్నారు. బిహార్? అభివృద్ధి కేవలం ఎన్డీఏతోనే సాధ్యం అవుతుంది."

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు...



ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం
ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొన్న ప్యాసింజర్ రైలు
గూడ్స్ రైలుపైకి ఎక్కిన ప్యాసింజర్ రైలు కోచ్
ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. మిగతా..2లో


## లాలూ కొడుకు సీఎం, సోనియా గాంధీ కుమారుడు ప్రధాని కాలేరు

- బిహార్? ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్? షా
- వారసత్వ రాజకీయాలపై విమర్శలు
- కమలం గుర్తుకే ఓటు వేయాలని పిలుపు



ఢిల్లీ: బిహార్‌లో ఎన్నికల ప్రచారంలో ఆర్?జేడీ అధినేత లాలూ ప్రసాద్ యావద్, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ కుమారుడు సీఎం, సోనియా కుమారుడు ప్రధాని కాలేరని విమర్శించారు. బిహార్?లో తిరిగి ఆర్?జేడీ 'జంగల్‌రాజ్' ఏర్పడకుండా కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం దర్భంగా జిల్లాలో వరుసగా జరిగిన వేర్వేరు ప్రచారసభల్లో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఆర్?జేడీ, కాంగ్రెస్? నేతలు ప్రజల కంటే కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. లాలూ-రాబ్రీ తమ కుమారుడిని ముఖ్యమంత్రిగా, సోనియా గాంధీ తన కుమారుడిని ప్రధానమంత్రిగా చేయాలనుకుంటున్నారు. లాలూ కుమారుడు సీఎం, సోనియా గాంధీ కుమారుడు ప్రధాని కాలేరని నేను చెబుతున్నా. బిహార్‌లో సీఎంగా నీతీశ్? కుమార్ ఉంటే, దిల్లీలో ప్రధాని కుర్చీలో నరేంద్ర మోదీ ఉన్నారు' అని అమిత్? షా పేర్కొన్నారు. నవంబర్ 6న తప్పు చేస్తే బిహార్‌లో హత్యలు, లూటీలు, అపహరణలు, మిగతా..2లో

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్



- డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని ఆదేశం
- రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు
- నివేదిక పంపాలని కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా ఆదేశం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

- తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ
- పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ
- ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ



అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో మిగతా..2లో

## వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం



- దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

మొదటి పేజీ తరువాయి

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా మంగళవారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇక బుధ, గురువారాల్లో సైతం రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ వెల్లడించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు...

ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

### ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

### ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

## కర్నూలు నుంచి చేవెళ్ల దాకా.. హద్దుమీరిన నిర్లక్ష్యం

విశాలమైన మన దేశంలో రోడ్డు ప్రమాదాలు జరగడం సహజమే.. అయినా కానీ ఆయా ప్రమాదాలకు కారణాలు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి రోడ్డు, డ్రైవింగ్ సంబంధిత కారణాలు, ఇక రెండవది వ్యవస్థీకృత లోపాల మూలాన జరిగే యాక్సిడెంట్స్. దీనికి ప్రధానంగా వ్యవస్థలలో ఉన్న లోపాలే కారణం.

క్వాంటం వ్యాలీ నుంచి గూగుల్ ఏఐ హబ్‌దాకా.. టెక్నాలజీ విప్లవానికి ఏపీ వేదిక

రోడ్డు డ్రైవింగ్ కారణాలలో అతివేగం డ్రైవర్ల సమన్వయ లోపంలో రాత్రి వేళ డ్రైవర్లు నిద్రమత్తులో ఉండడం వంటివి ప్రధానంగా కనిపిస్తాయి. కర్నూలు ఘటనలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన తర్వాత డ్రైవర్ వెంటనే బస్సును ఆపకపోవడం, చిన్న ప్రమాదంగా భావించడం కూడా తీవ్రతను పెంచింది. ఆ బస్సు ప్రమాదం, అక్కడ జరిగిన అగ్నిప్రమాదం రాష్ట్రంలోనే కాక, దేశవ్యాప్తంగా రవాణా భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. రాత్రివేళ జరిగిన ఈ ఘోర ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమై, ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. రోడ్డు ప్రమాదాల కంటే కూడా బస్సు అగ్నిప్రమాదాలు మరింత ఎక్కువ ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయి.

ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరా?.. ప్రభుత్వం ఉపశమనం కలిగించాలి!

### ఒక్క భద్రత కూడా పాటించలే...

సాధారణంగా బస్సు ప్రమాదాలకు అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రధాన కారణాలు అవుతుంటాయి. అయితే, కర్నూలు ఘటనలో బస్సు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల ప్రమాదం మొదలైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. బైక్‌ను ఈడ్చుకెళ్లడం వల్ల ఇంధన ట్యాంక్ దెబ్బతిని, డీజిల్ రోడ్డుపై చిందడం, ఇంజిన్ వేడితో నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ చిన్న ప్రమాదమే ఇంతటి ఘోర విషాదంగా మారడానికి అనేక భద్రతా లోపాలు కారణమయ్యాయి. అత్యవసర ద్వారాలు పనిచేయకపోవడం, అద్దాలు పగలగొట్టే హ్యామర్‌లు అందుబాటులో లేకపోవడం, బస్సులో ఖాళీ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు ఉండడం వంటి నిర్లక్ష్యాలు మంటల నుండి ప్రయాణికులు తప్పించుకునే అవకాశాన్ని పూర్తిగా లేకుండా చేశాయి.

పురుషాధిక్య జపాన్‌లో మహిళా నాయకత్వం %-% సనే తకైచి కొత్త అధ్యాయం

లిథియం బ్యాటరీలు పేలి ప్రాణాలు హరీ..

వాహన లోపాలకు వస్తే, ఇక్కడ ట్రావెల్స్ యాజ మాన్యం బాధ్యత చాలా ఎక్కువగా ఉంది. నిబంధనలకు విరుద్ధంగా లగేజీ క్యాబిన్‌లో అధిక సంఖ్యలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర సులభంగా అంటు కునే పదార్థాలను రవాణా చేయడం మంటల తీవ్రతను పెంచింది. ముఖ్యంగా, లిథియం బ్యాటరీలు అధిక వేడికి పేలిపోవడం వల్ల మంటలు వేగంగా ప్రయాణికుల కంపార్ట్‌మెంట్‌కు వ్యాపించాయి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు పనిచేయకపోవడం, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ లేక పోవడం అనేది స్పష్టమైన భద్రతా నియమాల ఉల్లంఘన.

కవిత్వం కాదు.. ఇదొక యుద్ధభేరి!

పరోక్ష బాధ్యత వీళ్లదే..

ఈ నిర్లక్ష్యానికి ట్రావెల్స్ యజమానులే మొదటి బాధ్యులు. అంతేకాకుండా రవాణా శాఖ అధికారులు కూడా తగిన తనిఖీలు చేయకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వాహ నాలను రోడ్లపై తిరగడానికి అను మతించడం వల్ల వారు కూడా పరోక్షంగా బాధ్యత వహించాలి. ద్విచక్ర వాహనాలను నడిపేవారికి హెల్మెట్ లేకపోతే ఫైన్ వేసే అధికారులకు ఇటువంటి సరైన పర్మిట్లు లేని బస్సులు కనిపించవా? అన్నదే సామాన్యుని మదిలో మెదులుతున్న ప్రశ్న ! ఇప్పటికైనా వారు కళ్లు తెరిచి హడావుడి చెకింగ్‌లు కాకుండా సరైన పర్మిట్లు లేని బస్సులపై కొరడా ఝుళిపించాలి. రోడ్లపై పెట్రోలింగ్ పెంచాలి.

హద్దుమీరిన నిర్లక్ష్యానికి పరాకాష్ట

కర్నూలు బస్సు దుర్ఘటన కేవలం ఒక రోడ్డు ప్రమాదం కాదు, ఇది మన రవాణా వ్యవస్థలోని లోపాలను, నియం త్రణ లేమిని, లాభాపేక్షతో కూడిన నిర్లక్ష్యాన్ని చూపించే ఒక హెచ్చరిక. నిండు ప్రాణాలను బలిగొన్న ఈ విషాదం నుండి మనం గుణపాఠం నేర్చుకోవాలి. కేవలం దర్యాప్తు నివేదికలు సమర్పించడం కాకుండా, ప్రభుత్వాలు, రవాణా శాఖ అధికారులు, ట్రావెల్స్ యాజమాన్యాలు కలిసి కట్టుగా చిత్తశుద్ధితో పనిచేసి భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలి. ప్రతి పౌరుడి ప్రాణం విలువైంది. ఇకపై ఇటువంటి విషాదాలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం తక్షణ కర్తవ్యం.

మరో ఘోర రోడ్డు ప్రమాదం..

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం మీర్జాగుడ వద్ద జరిగిన తాజా ఘటనలో ఆర్టీసీ బస్సును కంకర లోడు టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో బస్సు కుడి వైపు పూర్తిగా నుజ్జునుజ్జయింది. బస్సులో 70 మంది ప్రయాణి కులున్నారు. కంకర కింద ఇరుక్కుపోయి 24 మంది మృతి చెందారు. టిప్పర్ బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడి కక్కడే మృతిచెందారు. ఈ మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగులు. పేరుకే ఆర్టీసీ బస్సే అయినా, ప్రైవేట్ బస్సును లీజుకు తీసుకున్నారని సమాచారం. ఎట్లా ఈ పరిస్థితి మారేది? బయటికి వెళ్లిన వాళ్లు ఇక తిరిగి వస్తారనే నమ్మకం పూర్తిగా నశించిపోతూ ఉంది. మళ్లీ మళ్లీ అదే మాట..'ఇక్కడ కుక్కల ప్రాణాలకు ఉన్న విలువ మనుషుల ప్రాణాలకు లేదు. సత్యం'.

# ఎర్రచందనం సాగుదారులకు జాతీయ జీవవైవిధ్య అథారిటీ నిధులు

మొదటి పేజీ తరువాయి

ఎర్రచందనం సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతులకు జాతీయ జీవవైవిధ్య అథారిటీ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని 198 మంది రైతులు, సాగుదారులతో పాటు ఒక విద్యా సంస్థకు కలిపి మొత్తం రూ. 3 కోట్లను మంగళవారం విడుదల చేసింది. జీవ వనరుల సుస్థిర వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిధులను పంపిణీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. 'యాక్సెస్ అండ్ బెనిఫిట్-షేరింగ్' ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా ఈ ఆర్థిక సాయాన్ని అందించారు. లబ్ధిదారుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల్లోని 48 గ్రామాలకు చెందిన రైతులు ఉన్నారు. ఈ నిధుల విడుదలలో ఆంధ్రా యూనివర్సిటీ కూడా ప్రయోజనం పొందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ద్వారా ఈ నిధుల పంపిణీ జరిగింది. వినియోగదారులకు సరఫరా చేసిన ఎర్రచందనం కలప పరిమాణాన్ని బట్టి, ఒక్కో రైతుకు రూ. 33,000 నుంచి గరిష్ఠంగా రూ. 22 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. కలప అమ్మకం ద్వారా వచ్చిన విలువ కంటే లబ్ధిదారులు అధిక మొత్తంలో ప్రయోజనం



పొందుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఎర్రచందనం పరిరక్షణకు, రైతులకు ప్రోత్సాహం అందించేందుకు ఎన్‌బీఏ ఈ చర్యలు చేపట్టింది.

గతంలో కూడా ఎన్‌బీఏ భారీగా నిధులను విడుదల చేసింది. ఎర్రచందనం సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక అటవీ శాఖలు, ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డుకు కలిపి రూ. 48 కోట్లు, తమిళనాడు రైతులకు రూ. 55 లక్షలు అందజేసింది. ఎర్రచందనంపై 2015లో ఎన్‌బీఏ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కమిటీ సూచనల ఫలితంగానే, 2019లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ సాగు చేసిన ఎర్రచందనం ఎగుమతికి అనుమతిస్తూ విధానపరమైన సడలింపులు ఇచ్చింది. జీవవైవిధ్య పరిరక్షణను లాభదాయకమైన జీవనోపాధిగా మార్చవచ్చని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అధికారులు వివరించారు.

# జగన్ హయాంలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..

మొదటి పేజీ తరువాయి

సుమారు రూ.17 కోట్ల 22 లక్షల విలువ గల ఉల్లి పంటను కొనుగోలు చేశామని చెప్పుకొచ్చారు. ఉల్లి పంట పాడవ్వకుండా రైతులకు తమ ప్రభుత్వం మేలు చేసిందని వివరించారు. 2020లో వైసీపీ హయాంలో ఉల్లి ధర పడిపోతే మద్దతు ధర రూ.770లు ప్రకటించడం తప్పా చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించి, రైతులకు కేవలం రూ.75 లక్షలు మాత్రమే చెల్లించిన విషయం అవినాష్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ హయాంలో క్వింటాకు ఉల్లి ధర రూ.770 నిర్ణయించారని, కానీ



రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ఉత్తమ నిర్ణయంతో క్వింటాకు రూ.1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు, విపత్తుల సమయంలో మాత్రమే వైసీపీ నేతలు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు మంత్రి అచ్చెన్నాయుడు. గత ఐదేళ్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారా..? అని ప్రశ్నించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదని%'% గత జగన్ ప్రభుత్వ గందరగోళ విధానాలేనని ఎద్దేవా చేశారు. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాశ్‌రెడ్డి స్వభావమని విమర్శించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత అవినాశ్‌రెడ్డికి లేదని ఫైర్ అయ్యారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అన్నదాతలకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినప్పుడు వారికి ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్లకు కనపడటం లేదా..? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నల వర్షం కురిపించారు.

# లాలూ కొడుకు సీఎం, సోనియా గాంధీ కుమారుడు ప్రధాని కాలేరు

మొదటి పేజీ తరువాయి

బెదిరింపులు నిత్యకృత్యమవుతాయని అమిత్? షా హెచ్చరించారు. ప్రధాని మోదీ సారథ్యంలో మాత్రమే బిహార్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్?డీఏ తిరిగి అధికారంలోకి వస్తే బిహార్ ప్రజలు వైద్యం కోసం దిల్లీ, పట్నాకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, దర్భంగాలోనే నాణ్యమైన వైద్యసేవలు పొందవచ్చని అమిత్‌షా తెలిపారు. అలాగే ఎన్?డీఏ అధికారంలోకి వస్తే 26వేల కోట్లు ఖర్చు చేసి కోసి నదిజలాలను వ్యవసాయం కోసం వినియోగించేటమే కాకుండా వరదలకు అడ్డుకట్ట వేయనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే రానున్న 5 సంవత్సరాల్లో ప్రతి జిల్లాకు ఒక ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీ వస్తాయని తెలిపారు.

### కిసాన్ సమ్మాన్ నిధి పెంపు ప్రకటన

ఎన్?డీఏ అధికారంలోకి వస్తే 26వేల కోట్లు ఖర్చు చేసి కోసి



నదిజలాలను వ్యవసాయం కోసం వినియోగించేటమే కాకుండా వరదలకు అడ్డుకట్ట వేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.6వేలు సహాయాన్ని అందిస్తున్నారు. బిహార్?లో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మొత్తాన్ని రూ.9వేలకు పెంచుతాం. మోదీ ప్రభుత్వం వరికి రూ.2,369, మక్కజొన్నకు రూ.2,400, గోధుమకు రూ.2,600 కనీస మద్దతు ధర నిర్ణయించింది. అలాగే బిహార్? రైతుల కోసం ఈ పంటలను ఎంఎస్?పీ ధరలకే కొనుగోలు చేయడం కూడా ప్రారంభించింది.

### 'ఈసారి అలాంటి పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్'

రాష్ట్రంలో రోడ్లు నిర్మించడం లాలూ సిద్ధాంతం కాదని అమిత్ షా విమర్శించారు. రోడ్లు నిర్మించకపోతే పోలీసులు నేరస్థులను దగ్గరికి చేరుకోలేరనేది లాలూ సిద్ధాంతమని అన్నారు. కానీ తమ ప్రభుత్వం రోడ్లు నిర్మించిందని, ఇప్పుడు పోలీసులు ఆ జంగిల్ రాజ్ నేరస్థులను జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఇక ప్రధాని మోదీని, ఆయన తల్లిని ఆర్?జేడీ-కాంగ్రెస్ అవమానించిందని అమిత్? షా పునరుద్ఘాటించారు. రానున్న ఎన్నికల్లో అటువంటి రాజకీయ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. బిహార్? ప్రజలు ఈ అవమానికి ప్రతీకారం తీర్చుకుంటారని అన్నారు.

# జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణుల అత్యుత్సాహం - నిబంధనలు ఉల్లంఘన

మొదటి పేజీ తరువాయి

డీజే పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కృష్ణా జిల్లా గోపువానిపాలెంలో మాజీ %మీరా% కైలే అనిల్, వైఎస్సార్సీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు. హైవేపై ట్రాఫిక్ ఇబ్బంది కలిగించొద్దని వైఎస్సార్సీపీ నాయకులకు పోలీసుల సూచించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనిల్?కు మద్దతుగా వైఎస్సార్సీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఏం చేస్తారో చేసుకోండి హైవే మీద ఉంటాం అంటూ పోలీసులతో మాజీ అనిల్ దురుసుగా మాట్లాడారు. పమిడిముక్కల సీఐ చిట్టిబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైఎస్సార్సీపీ నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

### జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణుల అత్యుత్సాహం - నిబంధనలు ఉల్లంఘన

వాహనాలు ఒకదానికి ఒకటి ఢీ: కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్?లోని వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ఎంత మొర పెట్టుకుంటున్నా వినకుండా జగన్ కాన్వాయ్ ఇష్టం వచ్చినట్లు వెళ్తోంది. పెనమలూరు నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పెనమలూరు, గోశాల, గండిగుంట ప్రాంతాల్లో జగన్ ఆగి రైతులతో మాట్లాడుతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే జగన్ మాట్లాడేందుకు అనుమతులు లేకపోవడంతో పెనమలూరులో కేవలం అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. గోశాల వద్ద రైతులు తెచ్చిన ఎండిపోయిన వరి కంకులు అరటి మొక్కలను చూశారు. రైతులతో మాట్లాడుతూ దెబ్బతిన్న పంటను అధికారులు గుర్తించారా లేదా అని ప్రశ్నించారు. అనంతరం ఐదు నిమిషాలు పాటు ప్రజలకు అభివాదాలు చేస్తూ ముందుకు కదిలారు. పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల పోలీసుల ముందస్తు జాగ్రత్త పడ్డారు. నిబంధనలు ఉన్నప్పటికీ జగన్ భారీ కాన్వాయ్? ర్యాలీగా పామర్రు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ అస్తవ్యస్తమైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని గోపువానిపాలెంలో పోలీసులు ట్రాఫిక్ నిలిపేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త కోసమే ట్రాఫిక్ నిలిపినట్లు పమిడిముక్కల సీఐ చిట్టిబాబు వెల్లడించారు. కాగా కృష్ణా జిల్లాలో జగన్ పర్యటనకు పోలీసులు షరతులతో కూడిన అనుమతి మాత్రమే ఇచ్చారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను జగన్



పరిశీలించేందుకు వచ్చారు. అయితే అడుగడుగునా నిబంధనలను ఉల్లంఘించారు. పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో జగన్ పర్యటన సాగింది. జగన్ పర్యాటనల్లో గతంలో జరిగిన పలు ఘటనల నేపథ్యంలో వైఎస్సార్సీపీ నేతలు నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించినా వినిపించుకోలేదు. రామరాజుపాలెం, ఆకుమర్రు, సీతారామపురం, ఎస్.ఎన్ గొల్లపాలెంలో మాత్రమే పర్యటనకు అనుమతి ఇచ్చారు. ఆయా గ్రామాలలో 500 మందికి, 10 కాన్వాయ్ వాహనాలకు మాత్రమే అనుమతి ఉంది. జగన్ పర్యటనలో ద్విచక్ర వాహనాల వినియోగానికి అనుమతి ఇవ్వలేదు.

# వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, నవంబరు4 : దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశంలోని 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి.

వ్యవసాయ రంగం కీలక పాత్ర..

వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో



భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో తొలిస్థానంలో నిలిచాం..

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా మన దగ్గరి నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయ్ యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశాం..

2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పురుషాధిక్య జపాన్‌లో మహిళా నాయకత్వం సనే తకైచి కొత్త అధ్యాయం

జపాన్ దేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా 64 ఏండ్ల సనే తకైచి ఎంపిక కావడం ఓ అద్భుత చరిత్ర. పురుషాధిక్య జపాన్‌లో ఒక మహిళ దేశ ప్రధానిగా ఎంపిక కావడం ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తున్నది. 64 ఏండ్ల సనే తకైచి కోబ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా పొందారు. ఆటో మోటివ్ సంస్థలో తండ్రి, పోలీసు శాఖలో తల్లి పనిచేసే వారు. ఈమె హెవీ మెటల్ డ్రమ్మర్‌గానే కాకుండా పియానో వాయిద్యకారిణిగా కూడా పేరు తెచ్చుకుంది. స్కూబా డైవర్, రచయిత్రి, శాసనసభ్యురాలు, టీవీ ప్రసారకురాలిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి జపనీయుల మన్ననలు పొందారు. 2025 నుంచి లిబరల్ డెమొక్రటిక్ పార్టీకి అధ్యక్షురాలిగా సేవలు అందించారు. గత పదేళ్లకు పైగా మంత్రి పదవులు కూడా నిర్వహించిన ఈమె 1993 - 94ల్లో స్వతంత్ర అభ్యర్థిగా, 1994లో లిబరల్స్ సభ్యు రాలిగా, 1994 - 1996 మధ్య ఎన్ఎఫ్‌పిలో చేరి సభ్యురాలిగా ప్రజాసేవ చేశారు. నవంబర్ 1996లో ఎల్‌డిపీలో చేరి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. 'టకు యమమోటో'ను వివాహమాడిన ఈమెకు ముగ్గురు సంతానం. 2021లో జరిగిన పార్టీ నాయకత్వ ఎన్నికల్లో మూడవ స్థానంలో నిలిచిన తకైచి 2022 నుంచి 2024 వరకు ఆర్థిక భద్రతా సహాయ మంత్రిగా పని చేసింది. స్వలింగ వివాహాలను వ్యతిరేకించిన తకైచి జీవిత భాగస్వాములకు ప్రత్యేక ఇంటి పేర్లను గుర్తించడంతో పాటు జపాన్ సింహాసనంపై స్త్రీ వారసత్వం వంటి సామాజిక అంశాలపై సంప్రదాయవాద వైఖరి తీసుకున్నారు. వివాదాస్పదమైన యసుకుని పుణ్యక్షేత్రాన్ని క్రమం తప్పకుండా సందర్శించే తకైచి తైవాన్ అనుకూల, చైనా ప్రతికూల భావాలను వ్యక్తం చేసేవారు. నేడు జపాన్ జనాభాలో వృద్ధులు అధికంగా ఉండటం తకైచి పాలనకు ఒక అగ్ని పరీక్ష కానుంది. రోజురోజుకు జపాన్‌లో జనాభా తగ్గుతూ వృద్ధుల సంఖ్య పెరుగుతూ పనిచేసే బలగాలు తగ్గడంతో అభివృద్ధి కుంటుపడే విషమ పరిస్థితి

# సంపాదకీయం

## జొహ్రాన్.. మీరా.. మమ్దానీ.. సంస్కృతీ మథనం


“సంస్కృతి అనే పదాన్ని నేను విన్నప్పుడు నా పిస్టల్‌ను పేల్చటానికి సిద్ధంచేస్తాను” ఒక నాజీ రచయిత రాసిన నాటకంలో ఒక సైనికుడు అన్న మాటలవి. 1930ల నాటి జర్మనీలో నెలకొంటున్న పరిస్థితులను ఆ మాటలు కళ్లకుకడతాయి. సంస్కృతి అంటే సంప్రదాయాలూ, విశ్వాసాలూ అలవాట్లూ, పండుగలూ, నోములూ, ధర్మాధర్మ ఆలోచనలూ, ఇహలోక%-%పరలోక చింతనలుగా ఆ రచయిత భావించలేదు. అసలు అట్లాంటి సంస్కృతితో నాజీలకు ఎలాంటి ఇబ్బందీ లేదు. కానీ 1930ల నాటికి సంస్కృతికి ఆ అర్థం మారింది. పరిధి విస్తృతమైంది. భిన్నభావాలు సంఘర్షించే క్షేత్రంగా, హేతుబద్ధ ఆలోచనలకు వేదికగా, ప్రజాస్వామ్య చింతనకు కేంద్రంగా, సమానత్వ భావనకు స్ఫూర్తినిచ్చే ఇంధనంగా సంస్కృతి ఉండాలనే భావన ఆలోచనాపరుల్లో అప్పటికే బలపడింది. అట్లాంటి సంస్కృతి గురించి మాట్లాడినా, కోరుకున్నా వేళ్లు పిస్టల్ ట్రిగ్గర్ మీదకు వెళ్లే విధంగా నాజీలు పాలించారు. ఇప్పుడు అటువంటి భయానక పరిస్థితుల్లేవు. కానీ వాటి ఛాయలూ, ధోరణులూ చాలా చోట్ల కనపడుతున్నాయి. భావప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేదనుకునే అమెరికా కూడా వీటి ప్రభావానికి లోనవుతోంది. విశ్వవిద్యాలయాల్లో భావాలపై నిఘాలు పెరుగుతున్నాయి. సోషల్‌మీడియాలో భిన్నాభిప్రాయాలు ప్రకటించే వారి జాబితాలు తయారవుతున్నాయి. ఇజ్రాయెల్ విమర్శకులకు విద్యాలయాల్లో సీట్లు ఇవ్వకూడదనే ఆదేశాలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకతను కట్టడిచేయలేని విద్యాసంస్థలకు నిధులు నిలిపేసే చర్యలూ మొదలయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకాస్త ముందుకు వెళ్లి తనతో తీవ్రంగా విభేదించే వారందరినీ వామపక్షవాద పిచ్చివాళ్లుగా ముద్రవేస్తున్నారు. న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థిగా పోటీచేస్తున్న భారత సంతతికి చెందిన జొహ్రాన్ మమ్దానీకీ ఈ శాపనార్థాలు తప్పలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో 34 ఏళ్ల జొహ్రాన్ న్యూయార్క్ ఎన్నికల్లో గెలిస్తే అమెరికాలో అదొక మేలిమలుపు అవుతుంది! మరికొన్ని గంటల్లో అక్కడ పోలింగ్ మొదలవుతుంది. ఫలితం ఎలా ఉన్నా జొహ్రాన్ మాత్రం ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా ఎదురొడ్డి నిలబడ్డారు. తమ శ్రమతో, నైపుణ్యంతో, ఆలోచనలతో అమెరికా గడ్డను సుసంపన్నంచేసే వారందరికీ సమానావకాశాలు ఉండాలనీ, సమానహక్కులు దక్కాలనీ, సంపద వికేంద్రీకరణ జరగాలన్న వాదనతో ప్రచారం చేశారు. డెమొక్రాటిక్ సోషలిస్టుగా చెప్పుకొనే జొహ్రాన్ ఎన్నడూ తన భావాలనూ దాచుకోలేదు. బహుశా తల్లిదండ్రుల ప్రభావం జొహ్రాన్ మీద గాఢంగా ఉండివుండొచ్చు. ప్రముఖ దర్శకురాలు మీరానాయర్, ప్రొఫెసర్ మహమూద్ మమ్దానీ.. జొహ్రాన్‌కు తల్లిదండ్రులు. సలాంబాంబే, మిసిసిపి మసాలా, కామసూత్ర, మాన్‌సూన్ వెడ్డింగ్ లాంటి సినిమాలకు మీరా దర్శకత్వం వహించారు. భారతీయ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకుని రావటంలో మీరా పాత్రను విస్మరించలేం. మనల్ని మానవసంబంధాల లోతుల్లోకి తీసుకువెళ్లటమే కాదు.. భిన్న సంస్కృతుల కలయికనూ, దుర్భర పరిస్థితుల్లోనూ మనుషుల్లో తన్నుకుని వచ్చే ఆత్మస్థైర్యాన్నీ, సంప్రదాయ, పాశ్చాత్య ప్రభావాల పరస్పర రాపిడిలో ఎదురయ్యే జీవన సంఘర్షణలనూ మీరానాయర్ అద్భుతంగా చిత్రీకరించారు. మనుషుల జీవితాల్లోని వ్యక్తావ్యక్త అంశాలపై, అనుభూతులపై, ఆకాంక్షలపై, ఆరాటాలపై, అమానవీయాలపై, అసాంఘిక ప్రవృత్తులపై, పథభ్రష్టత్వాలపై ఎంతోకొంత వెలుతురు ప్రసరింపచేసి, మనలో సహానుభూతినీ, సానుభూతినీ, విశాలతనూ, విచారాన్నీ, అంతర్గత మథనాన్నీ పెంచటమే కళ పరమార్థం అనుకుంటే దానికి మీరానాయర్ ఖచ్చితంగా తోడ్పడ్డారు. ఇక మహమూద్ మమ్దానీ అయితే మనం ప్రపంచ రాజకీయాలను చూసే తీరుని మార్చివేయటంలో కీలకపాత్రను పోషించారు. బిన్‌లాడెన్ నేతృత్వంలోని ఇస్లామిక్ తీవ్రవాదులు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ భవనాలను విమానాలతో ఢీకొట్టించి (11%-09-%2001) వేలమందిని చంపివేసిన తర్వాత.. అమెరికా నుంచి ఆరంభమైన ఉధృత ప్రచారం సంస్కృతులూ, మతాల మధ్య అసంబద్ధ చీలికను తెచ్చింది. ఇస్లాం సంస్కృతిలోనే తీవ్రవాదాన్నీ, నిరంకుశత్వాన్నీ పెంచిపోషించే తత్వం ఉందనీ.. ఆధునిక జీవనాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ పరిరక్షించుకోటానికి ఆ సంస్కృతితో యుద్ధంచేయక తప్పదనే భావాలకు విపరీత ప్రాచుర్యం లభిస్తున్న నేపథ్యంలో మహమూద్ మమ్దానీ 2005లో ప్రభావవంతమైన పుస్తకాన్ని రాశారు. దాని పేరు మంచి ముస్లిం%-%చెడ్డ ముస్లిం (గుడ్ ముస్లిం, బ్యాడ్ ముస్లిం). ఆ పుస్తకం కలగచేసిన ప్రభావం అంతా ఇంతా కాదు. అమెరికా ప్రయోజనాలను సమర్థించే వారిని మంచి ముస్లింలు గానూ, వ్యతిరేకించే వారందరినీ చెడ్డ ముస్లింలు గానూ వర్గీకరించటంలో ఉన్న ప్రమాదాన్ని ఎత్తిచూపటంతోపాటు అసలు ఇస్లామిక్ టెర్రరిజాన్ని పాలుపోసి పెంచింది అమెరికానేనని గట్టి ఆధారాలతో మమ్దానీ విశ్లేషించారు. మనిషిలోని బలహీనతలను అధిగమించి అధ్యాత్మిక ఔన్నత్యాన్ని సాధించటానికి నిరంతర పోరాటం చేయాలని చెప్పే జిహాద్ మూల భావనను పెద్దఎత్తున రాజకీయాలకు అన్వయించి, రాజకీయ లక్ష్యాల సాధనకు ఉపయోగించటం ప్రచ్ఛన్నయుద్ధకాలంలో (కోల్డ్‌వార్) మొదలైందనీ, అందుకు కావాల్సిన సాధన సంపత్తిని సమకూర్చటంతోపాటు, అవసరమైన ప్రచారమూ అమెరికా సారథ్యంలోనే సాగిందనీ మమ్దానీ వివరించారు. ఏ దేశంలోనైనా ప్రభుత్వానికి కమ్యూనిజం పట్ల ఎంతోకొంత అనుకూలత ఉందన్న నిర్ధారణకు అమెరికాకు వస్తే.. అక్కడ సోవియట్ రష్యా ప్రభావం పెరిగే ప్రమాదం ఉందని అనిపిస్తే మతవాద శక్తులనూ, తెగల మధ్య ఉండే విభేదాలనూ రెచ్చగొట్టటం అనేక సందర్భాల్లో జరిగింది. లక్షల మంది ఆ చర్యలకు బలి అయ్యారు.

# రహదారుల మృత్యువేగం




మళ్లీ నడిరోడ్డు నెత్తుటి మడుగైంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో సోమవారం తెల తెలవారుతుండగా ఎదురుగా దూసుకొచ్చిన టిప్పర్ 19 మంది బస్సు ప్రయాణికుల నిండు జీవితాలను కబళించింది. చదువుల కోసం వస్తున్నవారూ, ఉద్యోగాల నిమిత్తం బస్సెక్కినవారూ, ఉపాధి ఆశించి బయల్దేరినవారూ, వైద్య చికిత్స కోసం ఎదురు చూస్తున్నవారూ... అందరికందరూ మృత్యుదాహంతో దూసుకొచ్చిన టిప్పర్ ధాటికి ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలవారు గుండెలవిసేలా రోదిస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. అది పేరుకు జాతీయ రహదారే కానీ, అడుగడుగునా గుంతలు. స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నళ్లు మచ్చుకైనా లేక జిల్లా రోడ్డు కన్నా ఘోరంగా ఉంటుంది. పర్యవసానంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా జడత్వం వదుల్చుకోని అధికార యంత్రాంగం తీరువల్ల ప్రమాదాలు నిత్యకృత్య మయ్యాయి. తెలంగాణ ఆవిర్భవించిన ఈ పదకొండేళ్ల చరిత్ర చూసినా ఈ రహదారిపైనే 300 మంది జీవితాలు ముగిసిపోయాయంటే ఎవరిని నిందించాలి? వేగాన్ని అదుపు చేయలేని స్థితిలో టిప్పర్‌లోని కంకర లోడంతా బస్సు ప్రయాణికులను కమ్మేసింది. అందుకే మృతుల సంఖ్య భారీగా ఉంది. జాతీయ హరిత ట్రిబ్యునల్ కేసు వల్ల రహదారి విస్తరణ పనుల ప్రారంభంలో జాప్యం చోటుచేసుకున్నదని అధికారులు చెబుతున్న మాట పాక్షిక సత్యం. పదేళ్ల క్రితం రహదారిని విస్తరించాలనుకున్నప్పుడే అక్కడ వందలాది ఊడలు దిగిన మర్రి చెట్లున్నా యనీ, వాటి తొలగింపు వివాదమవుతుందనీ అంచనా ఉండాలి. ఆ వృక్షాలకు ఇబ్బంది కలగని రీతిలో రహదారి కోసం ప్రత్యామ్నాయ స్థలమైనా చూడాలి లేదా వాటిని వేరే చోటుకు తరలించి విశాలమైన రహదారి నిర్మాణానికి పూనుకోవాలి. అది వారి బాధ్యత. ఆ విషయంలో ముందస్తు కసరత్తేమీ జరగలేదని జరిగిన పరిణామాలు గమనిస్తే అర్థమవుతుంది. అనాలోచితంగా విస్తరణ పనులకు పూనుకోవటం, సమస్యాత్మకం అయ్యేసరికి నిస్సహాయత ప్రదర్శించటం దారుణం. పర్యావరణ ప్రేమికులు జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేవరకూ చెట్ల తొలగింపును అధికారులు నిజంగానే సమస్యగా పరిగణించలేదా? ఈ విషయంలో జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) పాలకవర్గం ఇప్పటికే ఎంతో అనుభవం గడించివుండాలి. రహదారి డిజైన్ సమయంలో అదంతా మంట గలిసిందా? పర్యావరణంపై చైతన్యం పెరిగిన వర్తమానంలో చెట్ల తొలగింపును ఎవరూ అడ్డుకోరన్న భరోసా ఎక్కడిది? ఈ విషయంలో సంజాయిషీ చెప్పాలి. ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవటం, పనులకు ఆటంకం కలిగాక తీరిగ్గా హామీలిచ్చి ట్రిబ్యునల్‌లో స్టే తొలగింప జేసుకునే ప్రయత్నం చేయటం కారణంగా ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో వారు గమనించుకున్నారా? ప్రమాదాలు జరిగినప్పుడల్లా పాలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పరి హారం కూడా ప్రకటిస్తున్నారు. మంచిదే. కానీ దేశవ్యాప్తంగా వందలాది మంది ఉసురు తీస్తున్న ఈ వాహనాల అదుపు కోసం ఏం యోచిస్తున్నారు? ఇప్పుడొస్తున్న వాహనాల డిజైన్లన్నీ పాశ్చాత్య దేశాల రోడ్లను దృష్టిలో పెట్టుకుని రూపొందించినవి. మన దేశంలో అసలే రోడ్లు అంతంత మాత్రం. జాతీయ రహదారులు కూడా ఇలా అక్కడక్కడ సమస్యా త్మకంగానే ఉంటున్నాయి. అటువంటి రోడ్లపై రాకెట్ వేగంతో దూసుకెళ్లే వాహనాలను అనుమతించటం సబబేనా? కనీసం పెద్ద పెద్ద బండరాళ్లు, కంకర వగైరా లోడ్ మోసుకెళ్లే టిప్పర్‌ల వేగాన్నయినా పరిమితం చేయాల్సిన అవసరం లేదా? సరిగ్గా చేవెళ్ల వద్ద ప్రమాదం చోటుచేసుకున్న రోజే రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఒక టిప్పర్ పెనువేగంతో పోయి పలు వాహనాలను ఢీకొన్న ఉదంతంలో 14 మంది మరణించారు. మొన్న సెప్టెంబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక మాఫియా ట్రక్కు రాంగ్‌రూట్‌లో పోయి కారును ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇసుక, గ్రానైట్, కంకర, నాపరాళు వగైరా వ్యాపారాల్లో టిప్పర్లు అవసరాన్ని మించి లోడ్ మోసుకెళ్లటం, పెనువేగంతో పోవటం తరచూ కనబడుతోంది. వీటి నియంత్రణకు నిబంధనలు రూపొందించకపోతే, ఈ అరాచకాన్ని నిలువరించకపోతే జనం క్షమించరు.

# బీహార్‌లో ఏ కూటమి గట్టెక్కేనో?



దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికలతో పోలిస్తే బీహార్ ఎన్నికలు కీలకమైనవి. దేశ రాజకీయాలపైనా ప్రభావం చూపేలా బీహార్ ఎన్నికలుంటాయి. బీహార్ అనేక ప్రాంతీయ పార్టీల కలయిక. గిరిజన ఆదివాసీ పార్టీలు, కమ్యూనిస్టు పార్టీలు, వీటికితోడు జాతీయ పార్టీలు ఇలా అనేక పార్టీలు బీహార్‌లో తలపడుతున్నాయి. ఈ సారి జరుగబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు పరీక్షే. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చిన నితీష్‌కు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకమైనవి. అయితే అన్ని పార్టీలు రాజకీయ బురద జల్లుకుంటుండంతో ఎన్నికలు రోజురోజుకు రసవత్తరంగా సాగుతున్నాయి. బీహార్ ఎన్నికల్లో రెండు కూటములు ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటి పక్షాన బీజేపీంజేడీయూంఎల్జేపీ (రామ్విలాస్)లు, ఎన్డీయే కూటమి పక్షాన కాంగ్రెస్ంఆర్జేడీంకమ్యూనిస్టు సురాజ్ పార్టీలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. దేశంలో ప్రముఖ రాజకీయ స్ట్రాటెజిస్ట్‌గా పేరు పొందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ పార్టీ స్థాపించి సొంతంగా బరిలోకి దిగుతున్నారు. ఈ పార్టీ ఎన్నికల ప్రచారంలో అంతగా ప్రభావం చూపనప్పటికీ, ఓట్లు భారీగా చీల్చే అవకాశం ఉన్నది. మైనారిటీ ఓట్లు సైతం బీహార్‌లో భారీగా ఉన్నాయి. మజ్లిస్ పార్టీ బీజేపీకి బీ టీంగా వ్యవహరిస్తున్నదని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇండియా కూటమి మజ్లిస్‌ను పక్కనపెట్టింది. మజ్లిస్ సైతం సవాలుగా 100 స్థానాల్లో సొంతంగా పోటీచేసి తీరుతామని చెప్పడంతో మైనారిటీ ఓట్లు ఎటువైపునకు పడతాయో అన్నది అంతుచిక్కటం లేదు. కమ్యూనిస్టు పార్టీలు సైతం యువతకు పెద్దపీట వేస్తూ ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థి ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థులను బరిలో నిలిపాయి. బీహార్-జార?ండ్ సరిహద్దులో ఉన్న గిరిజన తెగల కోసం కొన్ని స్థానాలో ఝూర?ండ్ విముక్తి మోర్చా సైతం బరిలో నిలిచింది. ఈ విధంగా అనేక పార్టీల కలయికతో బీహార్ ఎన్నికలు ఉత్కంఠ కలిగిస్తున్నాయి. ఏ కూటమి అధికారం చేపట్టినా స్వల్ప మెజారిటీతోనే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీహార్ ఎన్నికలు కీలకంగా మారడానికి ప్రధాన కారణం (ఎస్ఐఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్. భారత ఎన్నికల సంఘం అనాధారిత, అసంబద్ధ, ఫేక్ ఓటర్లను తొలగించడానికి బీహార్‌లో ఉన్న ఓటర్ల జాబితాను వడపోసింది. ఓటర్లను వారి సంబంధిత పత్రాలతో (11 పత్రాలను) బూత్ లెవెల్ ఆఫీసర్‌కు సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం. దీనిపై పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉండే నియోజకవర్గాల్లో ఓటర్లను తొలగిస్తున్నారని ఆరోపణ వచ్చింది. సుప్రీం కూడా జోక్యం చేసుకొని ఈ ప్రక్రియను అందరికి ఆమోదయోగ్యం అయ్యేవిధంగా ఉండాలని ఎన్నికల సంఘాన్ని కోరింది. ఎన్నికల సంఘం మొత్తం ప్రక్రియను 3 నెలల్లో పూర్తిచేసి 68 లక్షల ఓటర్లను తొలగించింది. ఇది పెద్ద ప్రభావం చూపే ఆస్కారం ఉంది. ఎన్నికల సంఘం 2025, సెప్టెంబర్ 30 నాటికి 7.5 కోట్ల ఓటర్లతో నూతనంగా జాబితాను విడుదల చేసింది. మొత్తంగా బీహార్‌లో హంగ్ ఏర్పడితే ప్రశాంత్ కిశోర్ జన్ సూరజ్ పార్టీఎవరికీ మద్దతు ఇస్తుందనేది కీలకం కానున్నది. చిన్న పార్టీలు సైతం ఓట్లను చీల్చే అవకాశం స్పష్టంగా కనపడుతున్నది

# క్వాంటం వ్యాలీ నుంచి గూగుల్ ఏఐ హబ్‌దాకా.. టెక్నాలజీ విప్లవానికి ఏపీ వేదిక




భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిర్మించి, సామాజిక పురోగతి, పర్యావరణ స్థిరత్వం, సుపరిపాలన, ఉపాధి కల్పన, నవ్యావిష్కరణలకు నెలవైన అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలనే ప్రధాని నరేంద్ర మోడీ ‘వికసిత భారత్ ఏ2047’ లక్ష్యాన్ని చేరాలంటే ఆధునిక ప్రపంచంలో విప్లవాత్మక మార్పులకు కారకమౌతున్న ఏఐ, క్వాంటం కంప్యూటింగ్‌లపై పట్టు సాధించాలి. ఈ దిశగా దేశ ప్రస్థానాన్ని కీలక మలుపు తిప్పే రెండు చారిత్రాత్మక ఘట్టాలకు చంద్రబాబు నాయ కత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదికయ్యింది.

### కర్నూలు నుంచి చేవెళ్ల దాకా.. హద్దుమీరిన నిర్లక్ష్యం

మొదటిది క్వాంటం టెక్నాలజీ పరిశోధనలకు, ఆవిష్క రణలకు కేంద్రంగా అమరావతిలో భారతదేశపు మొట్ట మొదటి క్వాంటం వ్యాలీ ప్రారంభానికి పునాది పడటం, రెండవది భారత్ పరిణామ క్రమానికి నాందిగా విశాఖ పట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగం ఊపందుకున్నట్లే, ఈ కంపెనీల ఆగమనంతో ప్రపంచ డిజిటల్ మౌలిక వసతులకు కేంద్రంగా ఏపీ భాసిల్లబోతోంది.

### ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరా?..

### ప్రభుత్వం ఉపశమనం కలిగించాలి!

### డేటా సెంటర్ అనివార్యం కావడంతో..

గతంలో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో కంప్యూటర్లు కూడు పెడతాయా? అని కొందరు అవహేళన చేసినట్లే ప్రస్తుత డేటా సెంటర్ కేంద్రంపై కొందరు కువిమర్శలు చేస్తూ ఒక గొప్ప అవకాశాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాలంలోని సమాచారాన్ని పెద్ద మొత్తంలో ఒకే చోట భద్రపరచి, క్రమబద్ధీకరించి, పంపిణీ చేయడానికి ఉప యోగించే కేంద్రాలే డేటా సెంటర్లు. ఇతర దేశాలలో వందలాది డేటా సెంటర్లు ఉన్నాయి. తాజాగా భారత ప్రభుత్వం మన డేటా వేరే దేశాల్లో ఉండకూడదనే నిబంధన విధించడం వలన మన దేశంలో డేటా సెంటర్ల ఏర్పాటు అనివార్యం అయింది. అయితే ఈ డేటా సెంటర్లలో విద్యుత్, నీటి వినియోగం అధికంగా ఉంటుందనేది నిజం. కానీ విశాఖలో స్థాపిస్తున్న గూగుల్ డేటా సెంటర్‌లో అత్యంత సమర్థమైన, ఆధునిక లిక్విడ్ కూలింగ్ సిస్టమ్ వినియోగించడం వలన నీటి వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్ వినియోగం కూడా 20 శాతం తగ్గుతుంది. అలాగే ఈ డేటా సెంటర్ నిర్వహణకు కావలసిన 80 శాతం విద్యుత్ తమ స్వంత సౌర శక్తి ప్లాంట్ల ద్వారా వారే సమకూ ర్చుకోవడం వలన రాష్ట్రానికి అదనపు విద్యుత్ భారం ఉండదు. గ్లోబల్ నెట్‌వర్క్‌తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచేసే విధంగా గూగుల్ ఏఐ హబ్ డిజైన్ చేశారు.

పురుషాధిక్య జపాన్‌లో మహిళా నాయకత్వం %-% సనే తకైచి కొత్త అధ్యాయం

ఉత్పత్తి పరిమాణం పెరగడంతో..

భారతదేశం ప్రపంచ డేటాలో 20 శాతం ఉత్పత్తి చేస్తున్న ప్పటికీ, డేటా సెంటర్ సామర్థ్యంలో దాని వాటా కేవలం 3 శాతం మాత్రమే. ప్రభుత్వం కార్యక్రమాలు, ఇంటర్నెట్ విస్తరణ, స్మార్ట్‌ఫోన్లు, ఈ-కామర్స్, వేగంగా డిజిటల్ సేవల విస్తరణ వలన డేటా ఉత్పత్తి పరిమాణం విపరీతంగా పెరుగుతోంది. వివిధ రంగాల వ్యాపార సంస్థలు క్లౌడ్ సేవలు, ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్‌ను వేగంగా స్వీకరిస్తున్నాయి. దీనివల్ల బలమైన డేటా సెంటర్ అవసరం మరింత పెరుగుతోంది. నవీ ముంబై ప్రస్తుతం ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మూడవ అతిపెద్ద డేటా సెంటర్ మార్కెట్‌గా ఎదిగి షాంఘై, టోక్యో తర్వాత మూడవ స్థానంలో ఉంది. 2025 మార్చి నాటికి, భారతదేశంలో సుమారు 1,352 మెగావాట్లుగా ఉన్న మొత్తం డేటా సెంటర్ సామర్థ్యం.. 2030 నాటికి 4.5 గిగావాట్లు లేదా అంతకంటే ఎక్కువకు చేరుకోవచ్చనే అంచనాను విశాఖ సాకారం చేస్తోంది.

### కవిత్వం కాదు.. ఇదొక యుద్ధభేరి!

### ఈ హబ్.. అవకాశాల గని!

డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి కావలసిన అతి ముఖ్యమైన అంతర్జాతీయ కేబుల్ లాండింగ్ స్టేషన్, సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్ ముంబై, చెన్నై తరువాత విశాఖలో ఏర్పాటు కావడం వలన ఆసియా ఫసిఫిక్, అమెరికా దేశాలకు నేరుగా అనుసంధానించబడి విశాఖ ప్రపంచ స్థాయి కనెక్టివిటీ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. గూగుల్, టాటా గ్రూప్, అదానీ స్థాపిస్తున్న 3.5 గిగావాట్ల డేటా సెంటర్లతో విశాఖ భారతదేశ డిజిటల్ గేట్ వేగా రూపు దిద్దుకునే అవకాశం ఉంది. అమెరికా తర్వాత ప్రపంచంలో గూగుల్ నిర్మించబోయే అతిపెద్ద ఏఐ హబ్ అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్ సామర్థ్యం, భారీ స్థాయి ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయ పరిచి విశాఖను కృత్రిమ మేధ పరి వర్తన కేంద్రంగా నిలబెడుతుంది.

### స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి!

డేటా సెంటర్లు ఏర్పాటు అవుతుండటం వలన ఏఐ పరిశోధనలు, నిర్వహణ, అనుభవం ఉన్న మానవ వనరుల అవసరం చాలా ఎక్కువ. కనీసం లక్షన్నర పైగా ఉద్యోగాలు గూగుల్ ఏఐ హబ్ వలన లభించవచ్చు. అందుకే ప్రభుత్వం గూగుల్ ఏఐ హబ్ నిర్మాణానికి సమాంతరంగా స్కిల్ డెవలప్‌మెంట్ మీద మరింత దృష్టి పెట్టాలి. స్థానికంగా ఏఐ ఎకోసిస్టమ్ సృష్టిస్తే, మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు విశాఖ వైపు ఆకర్షితమవుతాయి. ఇప్పటికే గూగుల్ భారత్‌ను ఔట్ సోర్సింగ్ కేంద్రంగా కాకుండా, తన ప్రధాన ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటిగా చూస్తోంది. ఇక వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గూగుల్ వంటి సంస్థలు భారత్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణ, ప్రమాణాలు, సాంకేతిక ఆవిష్కరణలు తీసుకురావడం ద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడటమే కాకుండా స్థానిక పరిశ్రమకు లాభం కలిగిస్తాయి. గూగుల్ విశాఖ కేంద్రం విజయవంతమైతే, గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా, ప్రపంచ ఏఐ శక్తిగా భారత స్థానం సుస్థిరం కావడం ఖాయం.

## విశాఖపట్నంలో తెల్లవారుజామున భూకంపం

### - భయాందోళనకు గురైన ప్రజలు

గాజువాక/విశాఖపట్నం **(అక్షర విజేత) :** విశాఖ తెల్లవారుజామున 4.24 నిమిషాలకు విశాఖ నగరాన్ని స్వల్ప భూకంపం సంభవించింది. విశాఖలోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొంతమంది నివాస ప్రాంతాల వారు భూకంపం అనిపించడంతో ఇళ్ల బయటకు పరుగులు తీశారు. ముఖ్యంగా మురళీనగర్, గాజువాక, మాధురవాడ, ఎమ్.వి.పి కాలనీ, గోపాలపట్నం ప్రాంతాల్లో తేలికపాటి వణుకులు నమోదయ్యాయని స్థానికులు తెలిపారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.0 చుట్టుపక్కలగా నమోదై ఉండవచ్చని భూకంపశాఖ అంచనా వేస్తోంది. అధికారిక ధృవీకరణ కోసం నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్ సిఎస్) పరిశీలన ప్రారంభించింది.భూకంపం తక్కువ తీవ్రత ప్రస్తుతం ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వివరాలు లేవని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, జాగ్రత్త చర్యలుగా ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వంకాయలపాడు గ్రామ శివారులో కోతముక్క ఆటపై పోలీసుల దాడి..



ఎండ్లపాడు **(అక్షర విజేత) :** ఎడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామ శివారులో నిన్న రాత్రి కోతముక్క ఆట జరుగుతుందనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు.రాత్రి 12:30 గంటల సమయంలో జరిగిన ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు పోలీసులు పట్టుకున్నారు.వారి వద్ద నుండి నగదు 15,300 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. రాత్రి సమయంలో బందోబస్తు విధుల్లో పోలీసులు ఉన్నప్పుడు చట్టవిరుద్ధ కార్యకలాపాలు సాగుతాయని గుర్తించి, ఇలాంటి సంఘటనలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.ఈ సందర్భంగా ఎస్ఐ టి.శివరామకృష్ణ మాట్లాడుతూ, జూదం, కోతముక్క, కోడి పందేలు వంటి అక్రమ కార్యక్రమాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## నెల్లూరు నగరం లో కోటి సంతకాల సేకరణ కు విశేష స్పందన..

### నగరం లో మొదటగా లక్ష్యాన్ని పూర్తి చేసిన 52 వ డివిజన్...

### గడప గడప కు తిరిగి అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ. .



,నెల్లూరు బ్యూరో **(అక్షర విజేత) :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు నగర నియోజకవర్గంలో మొదటగా పూర్తి చేసిన 52వ డివిజన్ ఇన్ చార్జ్ మహబూబ్ బాషా ని డివిజన్ కో ఆర్డినేటర్ కందుకూరి రమేష్ తో పాటు పలువురు వైసిపి నేతలను వైయస్ఆర్సీపీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కింద పూర్తి చేసిన 2 వేల పత్రులను పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి వారు అందజేశారు.ఇదే స్ఫూర్తితో మిగిలిన డివిజన్ నేతలు కూడా పనిచేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నెల్లూరు నగర నియోజకవర్గం ముందుండేలా ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు నూనె రామసుబ్బయ్య కు ఘన సన్మానం.....





మర్రిపాడు **(అక్షర విజేత) :** బ్రాహ్మణపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన నూనె రామసుబ్బయ్యను పాఠశాల సిబ్బంది,సహచర పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వంతో పాటు ఉత్తమ విలువలు కలిగిన ఉపాధ్యాయుడిగా పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల సంక్షేమానికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెబ్సిబా,బ్రాహ్మణపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,విజయభాస్కర్,రవీంద్ర,సుబ్బారెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు,బంధుమిత్రులు,గ్రామస్తులుపాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీలో ప్రథమ స్థానం సంపాదించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం....



కోటనందూరు **(అక్షర విజేత) :** వాలీబాల్ టోర్నమెంట్లో తుని లోవకొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,తునిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ కు తుని, తొండంగి, కోటనందూరు మండలాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 40 జట్లు పాల్గొనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలియజేశారు. తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు కు క్రీడాకారుల ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు మరియు సిబ్బంది అభినందించారు.

## న్యాయం చేయండి మహాప్రభో అంటూ ఆవేదన వ్యక్తం చేసిన.... వివోఏ మద్దిల అనసూయ దేవి



**(అక్షర విజేత) :** ప్రత్తిపాడు ప్రతినిధి:ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మద్దిల అనసూయదేవి గత 20 సంవత్సరాలుగా పెద్దశంకర్లపూడి గ్రామంలో వివోఏ గా పని చేస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మద్దిల అనసూయదేవి ని విధుల నుంచి తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా మద్దిల అనసూయదేవి మీడియాతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పెద్దశంకర్లపూడి గ్రామంలో డ్వాక్రా వివోగా సేవలందిస్తూ సుమారు 30 గ్రూపులను ఏర్పాటు చేసి సక్రమంగా విధులు నిర్వహిస్తున్న నన్ను తొలగించారు.నన్ను తొలగించడం ఏమిటని గ్రామ టిడిపి నాయకులను ఆశ్రయించగా నువ్వు ఇక్కడ విధులు నిర్వహించడానికి అస్సలు వీలు లేదంటూ చెప్పడం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేను వరుపుల సత్యప్రభను ఆశ్రయించగా ఈ విషయంలో నాకు ఎటువంటి సంబంధం లేదని పెద్ద శంకర్లపూడి గ్రామ నాయకులను కలవమని ఆమె జవాబు ఇచ్చారు. గ్రామ నాయకుల కాళ్లు వేళ్ళు పట్టుకున్న కనీసం కనుకరించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.భర్త లేని నన్ను ఇంతలా మానసికంగా ఆందోళనకు గురి చేసి హింసించడం ఏమిటని దళిత కులానికి చెందిన మహిళను కాబట్టి ఇలా నన్ను విధుల నుంచి తొలగించడం ఏమిటని ఆమె మీడియా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా గ్రామ నాయకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించి వివోఏ గా విధులు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు.

## సిర్రి వారిగూడెం రోడ్ ట్రాక్టర్ ప్రమాదం లో యువకుడు మృతి



జీలుగుమిల్లి **(అక్షర విజేత) :** ఏలూరు జిల్లా:జీలుగుమిల్లి మండలం సిర్రివారి గూడెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.ట్రాక్టర్‌తో మట్టిని తరలిస్తుండగా జరిగిన ఘోర ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మట్టితో నిండిన ట్రాక్టర్‌ను దింపి వెనక్కి వస్తుండగా, రోడ్ పక్కనే ఉన్న మొద్దు ఎక్కి అదుపు తప్పింది.ఈ క్రమంలో ట్రాక్టర్‌పై ఉన్న యువకుడు కిందపడగా, ట్రాక్టర్ చక్రాల కింద నలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని సిర్రివారి గూడెం గ్రామానికి చెందిన పొట్ట అఖిల్ తండ్రి దుర్గారావు, తల్లి,లక్ష్మి దంపతుల కుమారుడుగా తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో మేనమామల దగ్గర ఉంటున్నాడు. యువకుడి మరణంతో చిర్రి వారి గూడెం గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై వి. క్రాంతి కుమార్ తెలిపారు.

## సూరపురాజుపేట మరియు బిళ్ళనందూరు రెవిన్యూ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....

### వ్యవసాయ శాఖ ఏడిఏ చంద్రశేఖర్.



కోటనందూరు **(అక్షర విజేత) :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం సురపురాజుపేట మరియు బిళ్ళనందూరు గ్రామలలో రబీ పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె కె జె చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు అందరూ అదికంగా ఎరువులు వాడటం వలన ఆకుముడత పురుగు ఎక్కువగా వచ్చిందని చెప్పారు.



వరిలో ఆకుముడత తెగులు నివారణకు ఇండెక్స కార్బ 14.5% ఎస్ సి మందును స్ప్రే చెయ్యమని చెప్పటం జరిగింది .అలాగే మాగుడు తెగులు మరియు మానిపండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనాజోల్ పిచికారీ చేయాలి. అలాగే పంట నమోదు చెయ్యటం జరిగింది కావున రైతులందరూ రైతు సేవా క్రేంద్రం కు వచ్చి మీ పంట నమోదు అయిందో లేదో చూసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఒక వేళ పంట నమోదు జరగని యడల ఈ రెండు రోజులలో చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు జగ్గ అప్పారావు , సురేష్ వి హెచ్ ఏ లు శ్రీలేఖ, బంగార్రాజు మరియు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సమావేశం... ఎస్సై రామకృష్ణ.




కోట నందూరు **(అక్షర విజేత) :** కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం,కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ , పెద్దపురం డీఎస్పీ శ్రీ హరిరాజు మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు ఆదేశాల మేరకు, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్సై టి. రామకృష్ణ , కోటనందూరు ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్లకు క్రింది అంశాలపై అవగాహన కల్పించారు.రాష్ డ్రైవింగ్ (అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం) వల్ల జరిగే ప్రమాదాల నివారణ. డ్రంక్ అండ్ డ్రైవ్ ు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చట్టపరమైన చర్యలు మరియు ప్రాణనష్టం జరుగుతుందని హెచ్చరిక. సైబర్ మోసాలు ు ఓటిపి షేరింగ్, డిజిటల్ అరెస్ట్, ఏపీకే ఫైల్ మోసాలు మొదలైన వాటి గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ, ప్రజలు తమ బ్యాంక్, ఫోన్ లేదా వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు మరియు పోలీసు శాఖ చేపడుతున్న ప్రజా భద్రతా చర్యలకు తమ మద్దతు ప్రకటించారు.

## కొత్తపెరుమళ్ళపూరం గ్రామ కార్యదర్శి వీరలక్ష్మిని సత్కరించిన యనమల.



కోటనందూరు **(అక్షర విజేత) :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తేట గుంట టిడిపి కార్యాలయంలో విపత్తుల సమయంలో సమర్ధవంతమైన విధులు నిర్వర్తించే ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు.మొంథా తుపాన్ సమయంలో చిగురుటాకులా వణికిన కొత్తపెరుమాళ్ళపురం పంచాయితీ సెక్రటరీ మాగాపు వీర లక్ష్మీ ఎంతో ధైర్యసాహసాలతో మత్స్యకారులకు అండ్ నిలిచి సహాయక చర్యలు చేపట్టారు.ఈమె సేవలను గుర్తించిన చంద్రబాబు మాగాపు వీర లక్ష్మీ కి మొంథా ఫైటర్ అవార్డుతో సత్కరించారు. ఈనేపధ్యంలో ఇవాళ(మంగళవారం) తేటగుంట క్యాంప్ కార్యాలయంలో వీర లక్ష్మి ని మాజీ ఆర్థిక మంత్రి సత్కరించారు.ఈకార్యక్రమంలోసీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి తుని ఎన్జీవో అధ్యక్షుడు టీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యనమలను సత్కరించిన స్కాట్ మెమోరియాల్ చర్చ నూతన కార్యవర్గ సభ్యులు..



కోటనందూరు **(అక్షర విజేత) :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం క్యాంప్ కార్యాలయం తేటగుంట తుని స్కాట్ మెమోరియల్ చర్చ్ నూతన కార్యవర్గ సభ్యులు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2025/26 సంవత్సరానికి చర్చ్ అధ్యక్షుడిగా టీ.వెంకట్రావు వైస్ ప్రెసిడెంట్ గా నీలాదేవి శెక్రటరీగా ఏఎస్ సుకుమార్ జాయింట్ సెక్రటరీగా మణి కుమార్, కోశాధికారిగా దల్లి అమర్నాథ్, సహాయ కోశాధికారిగా ఎస్ వరప్రసాద్ ఎన్నికైయ్యారు ఈనేపధ్యంలో ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమలను కలుసుకుని సత్కరించారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి సుర్ల లోవరాజు,ఒంటిమామిడి సర్పంచ్ అంగుళూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ సంపర్క్ అమలుపై సమీక్ష



తాడేపల్లిగూడెం **(అక్షర విజేత) :**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భారతీయ జనతా పార్టీ ఇచ్చిన గృహ సంపర్క్ కార్యక్రమాల అమలు తీరుపై ఆ పార్టీ నాయకులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశానికి అధ్యక్షులు దువ్వ శ్రీను అధ్యక్షత వహించారు. తాడేపల్లిగూడెం పట్టణ ఇన్చార్జి ఆర్ పుల్లాజీ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి భూదిరెడ్డి ఆదిలక్ష్మి, నియోజకవర్గ పార్టీ బాధ్యులు ఈతకోట భీమశంకర్ రావు (తాతాజీ) హాజరై శక్తి కేంద్రాలు, పోలింగ్ బూత్ కమిటీలు, అనుబంధ సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ పార్టీ కమిటీలు నామినేట్ పదవులకు సిఫార్సుల విషయంలో పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. తాతకి మాట్లాడుతూ పార్టీ కమిటీ లో వివిధ బాధ్యతలో ఉన్నవారు తప్పనిసరిగా వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలి అన్నారు. పుల్లకి మాట్లాడుతూ పార్టీ కమిటీ అనుబంధ సంఘాల ఏర్పాటులో పార్టీ నిర్దేశించిన మేరకు సమతుల్యత ఇరు వర్గాల భాగస్వామ్యంతో కమిటీ కూర్పు ఉండాలన్నారు. త్వరలో శక్తి కేంద్రాలు బూత్ కమిటీలు బాధ్యులు కలిసి పార్టీని ఉద్దేశించిన మేరకు గృహ సంపర్క్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగం జగపతిరామయ్య, జిల్లా నాయకులు కొండపల్లి నగేష్, తుమరాడ చిన్న, కసి రెడ్డి నాగ దుర్గ, రుక్కాల నాగ బుజ్జి, గోకా మహాలక్ష్మి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మారిశెట్టి నరసింహం మూర్తి, కర్రి విజయ పాల్గొన్నారు.





## నేడే స్పటిక లింగ దర్శనం

### బాలా త్రిపుర సుందరి పీఠంలో భారీ ఏర్పాట్లు



తాడేపల్లిగూడెం **(అక్షర విజేత) :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం బాలా త్రిపుర సుందరి పీఠంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు, స్పటిక లింగ దర్శనానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 3 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో కొలువైన స్పటిక లింగానికి 12 నదీ జలాల్ నుంచి తీసుకువచ్చిన నీటితో అభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు లింగ దర్శనం కల్పిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి తెలిపారు. శివుడి ఆత్మలింగంగా చెప్పే స్పటిక లింగాన్ని దర్శించడం వల్ల విశేష ఫలితం కలుగుతుందన్నారు. భక్తుల కోరికపై పౌర్ణమికి స్పటిక లింగ దర్శనం ఏర్పాటు చేశామన్నారు. వీటితోపాటు విశ్వేశ్వరునికి ఏకాదశ రుద్రాభిషేకం, హెూమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భగవన్నామ సంకీర్తనలు జ్యోతిర్లింగ సహిత లక్ష దీపార్చనకు ఏర్పాటు చేశామన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద్ వివరణ చేస్తారన్నారు. అన్ని శాఖల అధికారుల సూచనలతో వారి సహకారంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసామన్నారు. తాడేపల్లిగూడెం డిపో నుంచి వీరంపాలెం కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిఎం తెలిపారు. ఏర్పాట్లు పీఠం ఈమని శశి కుమార్ శర్మ, సందీప్ శర్మ పర్యవేక్షించారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో లక్ష దీపోత్సవం ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ ఆరా

### శ్రీ మఠంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మంత్రాలయం **(అక్షర విజేత) :** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం పై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆరా తీశారు. మంగళవారం స్థానిక శ్రీ మఠం చేరుకున్న ఆయనకు శ్రీ మఠం ధార్మిక అధికారి శ్రీపతి,సహాయక పిఆర్వో హెున్నొళ్ళి వ్యాసరాజాచార్ ,ఎస్సై శివాంజల్ సిబ్బందితో స్వాగతం పలికారు.ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు చేపట్టారు. అనంతరం ఆయనకు శ్రీ మఠం దివాన్ శేష వస్త్రం, ఫల మంత్రాక్షతలు, మెమోంటో అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నవంబర్ 05 వ తేదీన బుధవారం కార్తిక పౌర్ణిమను పురస్కరించుకుని పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీ మఠం లో జరుగనున్న లక్ష దీపోత్సవంతో పాటు తుంగభద్ర నది తీరంలో తుంగా హారతి కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సిఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ లు తగిన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు.

## శ్రీ కృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో పాల్గొన్న





### కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి .జిల్లా ఎస్పీ. విక్రాంత్ పటేల్. ఎమ్మెల్యే డాక్టర్. బీవీ

ఎమ్మిగనూరు **(అక్షర విజేత) :** ఎమ్మిగనూరుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మరియు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో అట్టహాసంగా నిర్వహించిన హనుమత్ సహిత సుబ్రహ్మణ్య హెూమములు, చండీ హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి వేదాశీస్సులు అందజేసి ప్రసాదాలు వితరణ చేశారు...

## ఎన్ సి సితో విద్యార్థుల్లో క్రమశిక్షణ





తాడేపల్లిగూడెం **(అక్షర విజేత) :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఎన్ సి సి శిక్షణ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయని దేశభక్తి పెరుగుతుందని టిబిఆర్ సైనిక్ స్కూల్ చైర్మన్ టి భోగేశ్వర రావు పేర్కొన్నారు. నియోజవర్గంలోని పెంటపాడు మండలం అల్లంపురం టి వి ఆర్ సైనిక్ స్కూల్ ఎన్సిసి విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భోగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల 19వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఏలూరులో నిర్వహించిన పది రోజుల శిక్షణ శిబిరంలో ఏ సర్టిఫికెట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన 49 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు సుబేదార్ యాదవ్, హవాల్దార్ దిలీప్, సైనిక్ స్కూల్ ఎన్సిసి ఆఫీసర్ ధనరాజు పాల్గొన్నారు.

# మన వంటగదే ఫార్మసీ.. దీన్ని నమిలి తిన్నారంటే ఈ వ్యాధులకు ఛూమంత్రం వేసినట్లే..

మన వంటగది ముఖ్యంగా ఒక చిన్న ఫార్మసీ.. మనకు కావలసిందల్లా ఆయుర్వేదం గురించి కొంచెం జ్ఞానం.. అంతే.. దాని చుట్టూ మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన అనేక మూలికలు కనిపిస్తాయి. వీటిలో ఒకటి అల్లం.. దీనిని ఆయుర్వేదంలో శుంఠి అని పిలుస్తారు.మన వంటగదే ఫార్మసీ.. దీన్ని నమిలి తిన్నారంటే ఈ వ్యాధులకు ఛూమంత్రం వేసినట్లే..మన వంటగది ముఖ్యంగా ఒక చిన్న ఫార్మసీ.. మనకు కావలసిందల్లా ఆయుర్వేదం గురించి కొంచెం జ్ఞానం.. అంతే.. దాని చుట్టూ మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన అనేక మూలికలు కనిపిస్తాయి. వీటిలో ఒకటి అల్లం.. దీనిని ఆయుర్వేదంలో శుంఠి అని పిలుస్తారు. అల్లం కేవలం సువాసన కలిగించే మసాలా దినుసు మాత్రమే కాదు.. కడుపు, కీళ్ళు, జలుబు, దగ్గు %-% బరువు తగ్గడానికి కూడా దివ్యౌషధం.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. అల్లంలోని ఔషధ గుణాలు పలు సమస్యలను నివారించడంలో సహాయ పడతాయి.. అల్లం ప్రయోజనాలు..అల్లం ఘాటైన రుచిని కలిగి ఉంటుంది.. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.. కామోద్దీపన, వేడి శక్తి, వాత %-% కఫాలను సమతుల్యం చేస్తుంది.. దీనిలోని మృదువైన లక్షణాలు (గురు-స్నిగ్ధ) మొత్తం ఆరోగ్యాన్ని రిపేర్ చేస్తుంది.. ఇది వాత %-% కఫ విధ్వంసకారి, కానీ పిత్తాన్ని కొద్దిగా పెంచుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. అల్లం ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి.అల్లం ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. అజీర్ణం %-% గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది.. శరీరానికి శక్తిని అందిస్తుంది. జలుబు %-% దగ్గును నయం చేసేందుకు సహాయపడుతుంది. అల్లంలోని.. జింజెరాల్, శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా శ్లేష్మాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుందిఅల్లం కీళ్ల నొప్పులు, వాపులకు చికిత్స చేయడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వికారం %-% వాంతులు చికిత్సలో కూడా ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.. కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. అల్లం జీవక్రియను వేగవంతం చేస్తుంది.. ఇది కొవ్వును కరిగించడాన్ని మెరుగుపరుస్తుంది. అల్లంను ఎలా ఉపయోగించాలి?దీన్ని ఉపయోగించడం సులభం. భోజనానికి ముందు తాజా అల్లంను నిమ్మకాయ %-% రాతి ఉప్పుతో నమలండి. ఎండిన అల్లం పొడి (పొడి అల్లం) ను గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు తీసుకోండిజలుబు




దగ్గు కోసం, అల్లంను తేనెతో కలపండి లేదా తులసి, దాల్చిన చెక్క %-% లవంగాలతో అల్లం టీ తాగండి.కీళ్ల నొప్పులకు, అల్లం పొడిని వేడి చేసిన తర్వాత పసుపు %-% ఆవ నూనెతో మసాజ్ చేయండి. బరువు తగ్గడానికి, ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ %-% అల్లం రసం గోరువెచ్చని నీటితో కలిపి త్రాగండి.దగ్గు %-% తలనొప్పి కోసం, ఎండిన అల్లం పేస్ట్‌ను నుదిటిపై రాయండి.. గొంతు నొప్పి కోసం, అల్లం %-% తేనె మిశ్రమాన్ని తీసుకోండి. అయితే, అల్లం వేడి ప్రభావాన్ని కలిగి ఉంటుంది.. కాబట్టి వేడి లేదా పిత్త ప్రాబల్యం ఉన్నవారు దీనిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. కడుపు పూతల, అధిక పిత్తం లేదా గర్భధారణ సమయంలో బాధపడుతుంటే అధిక వినియోగాన్ని నివారించండి.మన వంటగదే ఫార్మసీ.. దీన్ని నమిలి తిన్నారంటే ఈ వ్యాధులకు ఛూమంత్రం వేసినట్లే..మన వంటగది ముఖ్యంగా ఒక చిన్న ఫార్మసీ.. మనకు కావలసిందల్లా ఆయుర్వేదం గురించి కొంచెం జ్ఞానం.. అంతే.. దాని చుట్టూ మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన అనేక మూలికలు కనిపిస్తాయి. వీటిలో ఒకటి అల్లం.. దీనిని ఆయుర్వేదంలో శుంఠి అని పిలుస్తారు.మన వంటగదే ఫార్మసీ.. దీన్ని నమిలి తిన్నారంటే ఈ వ్యాధులకు ఛూమంత్రం వేసినట్లే..మన వంటగది ముఖ్యంగా ఒక చిన్న ఫార్మసీ.. మనకు కావలసిందల్లా ఆయుర్వేదం గురించి కొంచెం జ్ఞానం.. అంతే.. దాని చుట్టూ మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన అనేక మూలికలు కనిపిస్తాయి. వీటిలో ఒకటి అల్లం.. దీనిని ఆయుర్వేదంలో శుంఠి అని పిలుస్తారు. అల్లం కేవలం సువాసన కలిగించే మసాలా దినుసు మాత్రమే కాదు.. కడుపు, కీళ్ళు, జలుబు, దగ్గు %-% బరువు తగ్గడానికి కూడా దివ్యౌషధం.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. అల్లంలోని ఔషధ గుణాలు పలు సమస్యలను నివారించడంలో సహాయ పడతాయి. .అల్లం ప్రయోజనాలు..అల్లం ఘాటైన రుచిని కలిగి ఉంటుంది.. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.. కామోద్దీపన, వేడి శక్తి, వాత %-% కఫాలను సమతుల్యం చేస్తుంది.. దీనిలోని మృదువైన లక్షణాలు (గురు-స్నిగ్ధ) మొత్తం ఆరోగ్యాన్ని రిపేర్ చేస్తుంది.. ఇది వాత %-% కఫ విధ్వంసకారి, కానీ పిత్తాన్ని కొద్దిగా పెంచుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. అల్లం ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి..అల్లం ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. అజీర్ణం %-% గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది.. శరీరానికి శక్తిని అందిస్తుంది. జలుబు %-% దగ్గును నయం చేసేందుకు సహాయపడుతుంది. అల్లంలోని.. జింజెరాల్, శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా శ్లేష్మాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది.అల్లం కీళ్ల నొప్పులు, వాపులకు చికిత్స చేయడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వికారం %-% వాంతులు చికిత్సలో కూడా ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.. కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. అల్లం జీవక్రియను వేగవంతం చేస్తుంది.. ఇది కొవ్వును కరిగించడాన్ని మెరుగుపరుస్తుంది .అల్లంను ఎలా ఉపయో గించాలి? దీన్ని ఉపయోగించడం సులభం. భోజనానికి ముందు తాజా అల్లంను నిమ్మకాయ %-% రాతి ఉప్పుతో నమలండి. ఎండిన అల్లం పొడి (పొడి అల్లం) ను గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు తీసుకోండి.జలుబు %-% దగ్గు కోసం, అల్లంను తేనెతో కలపండి లేదా తులసి, దాల్చిన చెక్క %-% లవంగాలతో అల్లం టీ తాగండి.కీళ్ల నొప్పులకు, అల్లం పొడిని వేడి చేసిన తర్వాత పసుపు %-% ఆవ నూనెతో మసాజ్ చేయండి.బరువు తగ్గడానికి, ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ %-% అల్లం రసం గోరువెచ్చని నీటితో కలిపి త్రాగండి.దగ్గు %-% తలనొప్పి కోసం, ఎండిన అల్లం పేస్ట్‌ను నుదిటిపై రాయండి.. గొంతు నొప్పి కోసం, అల్లం %-% తేనె మిశ్రమాన్ని తీసుకోండి.అయితే, అల్లం వేడి ప్రభావాన్ని కలిగి ఉంటుంది.. కాబట్టి వేడి లేదా పిత్త ప్రాబల్యం ఉన్నవారు దీనిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. కడుపు పూతల, అధిక పిత్తం లేదా గర్భధారణ సమయంలో బాధపడుతుంటే అధిక వినియోగాన్ని నివారించండి.

# తొక్కే కదా అని పారేయకండి.. నిమ్మకాయ తొక్కలతో లాభాలు తెలిస్తే.. ఇకపై ఎవరూ పారేయరు

సాధారణంగా మనం నిమ్మకాయ రసం పిండుకుని తొక్కను పారేస్తాము. అలా తొక్కే కదా అని పడేస్తే.. మనం చాలా నష్టపోయినట్లే అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ, నిమ్మ తొక్కలో రసం కంటే ఎక్కువ పోషకాలు ఉన్నాయని దాదాపుగా ఎవరికీ తెలియదు. ఇది పోషక శక్తి కేంద్రం లాంటిది. ఈ తొక్కలు ఒక న్యూట్రియెంట్ పవర్ హౌస్ లాంటివి. ఈ తొక్కలో విటమిన్-సి, డీ-లిమొనెన్, ఫెక్టిన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా అధిక బరువు ఉన్న వాళ్లకు ఈ నిమ్మ తొక్కలు వరం లాంటివి. వాటిని సరిగ్గా వినియోగించుకుంటే.. బాడీ ఫ్యాట్ తగ్గి.. నాజూగ్గా మారుతారు. మరి.. నిమ్మ తొక్కలను ఎలా ఉపయోగిస్తే.. బరువు తగ్గుతారో ఇక్కడ తెలుసుకుందాం..తొక్కే కదా అని పారేయకండి.. నిమ్మకాయ తొక్కలతో లాభాలు తెలిస్తే.. ఇకపై ఎవరూ పారేయరునిమ్మ తొక్కలు నిజంగా ఇంట్లో ఒక మాయాజాలం చేస్తుంది. వాటిని పారవేయడం చేయకండి. దీంతో క్లీనింగ్, చర్మాన్ని తాజాగా ఉంచడం కోసం లేదా మీ ఇంటిని మంచి వాసనతో నింపడం కోసం వరకు నిమ్మ తొక్కలు ప్రతిచోటా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి, తదుపరిసారి మీరు నిమ్మకాయను జ్యూస్ చేసినప్పుడు, దానిని పారవేయడానికి బదులుగా, తొక్కను ఉపయోగించండి. ఇది మీ ఇంటిని స్థిరంగా ఉంచుతుంది. మీ డబ్బును ఆదా చేస్తుంది.నిమ్మ తొక్కలలో ఉండే సహజ నూనెలు, విటమిన్ సి మన చర్మం, జుట్టు, ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ తొక్కలు బ్యాక్టీరియాను చంపడానికి, దుర్వాసనలను తొలగించడానికి, వస్తువులను ప్రకాశవంతం చేయడానికి సహాయపడతాయి. ఈ తొక్కలో లభించే ముఖ్యమైన పోషకాలు ఇక్కడ ఉన్నాయి.విటమిన్ సి: ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాల నష్టాన్ని నివారిస్తుంది.ఇవి కూడా చదవండిఫైబర్, పెక్టిన్: ఇవి జీర్ణవ్యవస్థకు సహాయపడతాయి. త్వరగా ఆకలి వేయకుండా, ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి .ఫ్లేవనాయిడ్స్, డి-లిమోనీన్: ఇవి కొవ్వు జీవక్రియను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం: ఇవి ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. శరీర విధులను నియంత్రిస్తాయి.కొవ్వు జీవక్రియ మీరు బరువు పెరగటం గురించి ఆందోళన చెందుతుంటే, ఖచ్చితంగా మీ ఆహారంలో నిమ్మ తొక్కను చేర్చుకోండి. ఇది బరువు తగ్గడానికి బాగా సహాయపడుతుంది. నిమ్మ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. అందువలన, ఇది కేలరీల తీసుకోవడం నియంత్రించడంలో సహాయపడుతుంది.ముఖ్యంగా, నిమ్మ తొక్కలోని %ణ%- లిమోనీన్ అనే సమ్మేళనం శరీర కొవ్వును కాల్చడానికి జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సహజ నూనె బొడ్డు కొవ్వును కరిగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది కొవ్వును సమర్థవంతంగా కరిగించి బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది. నిమ్మ తొక్కను పేస్ట్ లా ఎలా ఉపయోగించాలి? మీ దినచర్యలో నిమ్మ తొక్కలను చేర్చుకోవడం చాలా సులభం. వాటిని బాగా కడిగి, ఎండలో లేదా స్టవ్ మీద తక్కువ మంట మీద ఆరబెట్టండి. వాటిని బ్లెండర్ లో మెత్తగా పొడి చేయండి. ఈ పొడిని ప్రతి ఉదయం ఒక గ్లాసు నీటిలో లేదా గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగాలి.తొక్కే కదా అని పారేయకండి.. నిమ్మకాయ తొక్కలతో లాభాలు తెలిస్తే.. ఇకపై ఎవరూ పారేయరుసాధారణంగా మనం నిమ్మకాయ రసం పిండుకుని తొక్కను పారేస్తాము. అలా తొక్కే కదా అని పడేస్తే.. మనం చాలా నష్టపోయినట్లే అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ, నిమ్మ తొక్కలో రసం కంటే ఎక్కువ పోషకాలు ఉన్నాయని దాదాపుగా ఎవరికీ తెలియదు. ఇది పోషక శక్తి కేంద్రం లాంటిది. ఈ తొక్కలు ఒక న్యూట్రియెంట్ పవర్ హౌస్ లాంటివి. ఈ తొక్కలో విటమిన్-సి, డీ-లిమొనెన్, ఫెక్టిన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా అధిక బరువు ఉన్న వాళ్లకు ఈ నిమ్మ తొక్కలు వరం లాంటివి. వాటిని సరిగ్గా వినియోగించుకుంటే.. బాడీ ఫ్యాట్ తగ్గి.. నాజూగ్గా మారుతారు. మరి.. నిమ్మ తొక్కలను ఎలా ఉపయోగిస్తే.. బరువు తగ్గుతారో ఇక్కడ తెలుసుకుందాం.. నిమ్మ తొక్కలలో ఉండే సహజ నూనెలు, విటమిన్ సి మన చర్మం, జుట్టు, ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ తొక్కలు బ్యాక్టీరియాను చంపడానికి, దుర్వాసనలను తొలగించడానికి, వస్తువులను ప్రకాశవంతం చేయడానికి సహాయపడతాయి. ఈ తొక్కలో లభించే ముఖ్యమైన పోషకాలు ఇక్కడ



ఉన్నాయి.విటమిన్ సి: ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాల నష్టాన్ని నివారిస్తుంది. ఫైబర్, పెక్టిన్: ఇవి జీర్ణవ్యవస్థకు సహాయ పడతాయి. త్వరగా ఆకలి వేయకుండా, ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి.ఫ్లేవనాయిడ్స్, డి-లిమోనీన్: ఇవి కొవ్వు జీవక్రియను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం: ఇవి ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. శరీర విధులను నియంత్రిస్తాయి.కొవ్వు జీవక్రియ మీరు బరువు పెరగటం గురించి ఆందోళన చెందుతుంటే, ఖచ్చితంగా మీ ఆహారంలో నిమ్మ తొక్కను చేర్చుకోండి. ఇది బరువు తగ్గడానికి బాగా సహాయ పడుతుంది. నిమ్మ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. అందువలన, ఇది కేలరీల తీసుకోవడం నియంత్రించడంలో సహాయపడుతుంది.ముఖ్యంగా, నిమ్మ తొక్కలోని %ణ%- లిమోనీన్ అనే సమ్మేళనం శరీర కొవ్వును కాల్చడానికి జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సహజ నూనె బొడ్డు కొవ్వును కరిగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది కొవ్వును సమర్థవంతంగా కరిగించి బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది.నిమ్మ తొక్కను పేస్ట్ లా ఎలా ఉపయోగించాలి? మీ దినచర్యలో నిమ్మ తొక్కలను చేర్చుకోవడం చాలా సులభం. వాటిని బాగా కడిగి, ఎండలో లేదా స్టవ్ మీద తక్కువ మంట మీద ఆరబెట్టండి. వాటిని బ్లెండర్ లో మెత్తగా పొడి చేయండి. ఈ పొడిని ప్రతి ఉదయం ఒక గ్లాసు నీటిలో లేదా గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగాలి.

# ఈ 3 పండ్లు రోజూ తింటే.. మీ ఒంట్లో యూరిక్ యాసిడ్ చిటికెలో హాంఫట్!

ఆఫీసు భోజనం అయినా, స్నేహితులతో కేఫ్ లలో లేదా రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ లో ఎక్కడ ఉన్నా వేడివేడిగా పరాఠాలు, సమోసా వంటి వివిధ స్ట్రీట్ ఫుడ్ రుచులు తెగ ఆస్వాదిస్తుంటారు. ఫలితంగా శరీరంలో యూరిక్ యాసిడ్ ప్రభావాలు కనిపిస్తుంటాయి. ప్రారంభంలో చాలా మంది ఈ యూరిక్ యాసిడ్..నేటి కాలంలో దాదాపుగా చాలా మంది ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడ్డారు. ఆఫీసు భోజనం అయినా, స్నేహితులతో కేఫ్ లలో లేదా రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ లో ఎక్కడ ఉన్నా వేడివేడిగా పరాఠాలు, సమోసా వంటి వివిధ స్ట్రీట్ ఫుడ్ రుచులు తెగ ఆస్వాదిస్తుంటారు. ఫలితంగా శరీరంలో యూరిక్ యాసిడ్ ప్రభావాలు కనిపిస్తుంటాయి. ప్రారంభంలో చాలా మంది ఈ యూరిక్ యాసిడ్ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీంతో పాదాల అరికాళ్ళు, మోకాలు, మోచేతులలో నొప్పి మొదలవుతుంది. ఎక్కువసేపు కూర్చుంటే పాదాలు కూడా ఉబ్బుతాయి. ఇక్కడే ఆర్థరైటిస్ కూడా మొదలవుతుంది. యూరిక్ యాసిడ్ ను ప్రారంభంలోనే నివారించగలిగితే మనుముందు సమస్యలను పూర్తిగా అణచివేయవచ్చని వైద్యులు అంటున్నారు. లేదంటే సమస్య పెరుగుతుంది. ఇది మొదట నొప్పితో ప్రారంభమైనప్పటికీ యూరిక్ యాసిడ్ మూత్రపిండాలు, గుండెకు మీద కూడా తీవ్ర ప్రభావాలు చూపుతుంది.యూరిక్ యాసిడ్ లక్షణాలు గుర్తించినప్పుడు సాధారణంగా ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది. పాలకూర, టమోటాలు, పప్పులు, మాంసం, చేప నూనె, కాఫీ, కేకులు, వీటిని అస్సలు తినకూడదు. అయితే మూడు రకాల పండ్లు మాత్రం ఖచ్చితంగా తినాలి. వీటిని క్రమం తప్పకుండా తింటే, అవి మ్యాజిక్‌లా పనిచేస్తాయి. ఒంట్లో యూరిక్ యాసిడ్ వేగంగా తగ్గుతుంది.చెర్రీస్‌జిచెర్రీస్ లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీర నొప్పులను తగ్గిస్తుంది. అంతే కాదు ఈ పండు యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో కూడా



సహాయపడుతుంది.

ఇవి కూడా చదవండివిటమిన్ సి యూరిక్ యాసిడ్ కు పెద్ద శత్రువు. శరీరంలో విటమిన్ సి స్థాయి పెరిగినప్పుడు యూరిక్ యాసిడ్ మ్యాజిక్‌లా తగ్గుతుంది. కాబట్టి నారింజ, నిమ్మకాయలను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఫలితంగా యూరిక్ యాసిడ్ స్థాయి తగ్గడం మీరు గమనిస్తారు. యాపిల్స్‌జివిటమిన్ సి మాత్రమే కాదు. యూరిక్ యాసిడ్ తగ్గించడంలో విటమిన్ ఎ కూడా గొప్పగా పనిచేస్తుంది. ఈ విషయంలో ఆపిల్స్ సరైన పండు. ఆపిల్స్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ కూడా దూరంగా ఉంటుంది. ఒంట్లో యూరిక్ యాసిడ్ వేగంగా తగ్గుతుంది.చెర్రీస్‌జిచెర్రీస్ లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీర నొప్పులను తగ్గిస్తుంది. అంతే కాదు ఈ పండు యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.ఇవి కూడా చదవండివిటమిన్ సి యూరిక్ యాసిడ్ కు పెద్ద శత్రువు. శరీరంలో విటమిన్ సి స్థాయి పెరిగినప్పుడు యూరిక్ యాసిడ్ మ్యాజిక్‌లా తగ్గుతుంది. కాబట్టి నారింజ, నిమ్మకాయలను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఫలితంగా యూరిక్ యాసిడ్ స్థాయి తగ్గడం మీరు గమనిస్తారు. యాపిల్స్‌జివిటమిన్ సి మాత్రమే కాదు. యూరిక్ యాసిడ్ తగ్గించడంలో విటమిన్ ఎ కూడా గొప్పగా పనిచేస్తుంది. ఈ విషయంలో ఆపిల్స్ సరైన పండు. ఆపిల్స్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ కూడా దూరంగా ఉంటుంది

# నీటి స్నానం, పాల స్నానం కాదు..


# అడవి స్నానంతో ఎన్ని లాభాలో




ఇది పాల స్నానం కాదు, నీటి స్నానం కాదు, అడవి స్నానం..! ఈ స్నానం చేస్తే మీ నొప్పులన్నీ మాయమై ఫుల్ రిలాక్స్ అవుతారు..అదేంటి.. సాధారణంగా మనమందరం నీటి స్నానం చేస్తాము. కొందరు పాల స్నానం కూడా చేస్తారనే విషయం వినే ఉంటాము. కానీ, మీరు ఎప్పుడైనా ఫారెస్ట్ బాత్ గురించి విన్నారా..? అవును, ఈ ఫారెస్ట్ బాత్ అంటే ఏమిటి? దాని గురించి పూర్తి సమాచారం ఇక్కడ చూద్దాం...1980లలో జపాన్‌లో ఉద్భవించిన షిరిన్-యోకు అనే ఆచారం ఇప్పుడు ఫారెస్ట్ బాతింగ్ అని పిలుస్తారు. ఇది అడవిలో నడవటం మాత్రమే కాదు, ప్రకృతితో లోతైన మానసిక సంబంధం. నగర జీవితంలోని ఒత్తిడిని తగ్గించడానికి, మనశ్శాంతి కోసం జపనీయులు ఈ పద్ధతిని సహజ ఔషధంగా ఉపయోగిస్తారు.అటవీ స్నానం అంటే ఏమిటి?:షరిన్ అంటే అడవి..యోకు అంటే స్నానం. ఇది మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రకృతి చికిత్స లాంటిది. అడవి స్నానం అంటే నదుల్లో దూకడమో, కొండలు ఎక్కడమో కాదు. పచ్చటి ప్రదేశంలో మనస్ఫూర్తిగా, ప్రశాంతంగా గడపడం. అడవిలో నెమ్మదిగా నడవడం, గాఢంగా గాలి పీల్చుకోవడం, సహజమైన పరిసరాలను ఇతర ఆలోచనలు, వ్యాపకాలు లేకుండా గమనించడం. పక్షుల కిలకిలలు, ఆకుల శబ్దాలు, నేల సువాసన %-% వీటన్నిటి మధ్య మీ శరీరం, మనస్సు ప్రకృతి లయలో విశ్రాంతి పొందుతాయి. దీని అర్థం మన ఇంద్రియాలను అటవీ వాతావరణంలో పూర్తిగా నిమగ్నం చేయడం.ఇవి కూడా చదవండిఅడవి స్నానం శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. హృదయ స్పందన రేటును సమతుల్యం చేస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చెట్ల నుండి వచ్చే ఫైటోన్‌సైడ్స్ అనే సహజ నూనెలు, పీల్చినప్పుడు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ నూనెలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో కూడా సహాయపడతాయి.మానసిక ఆరోగ్యంపై ప్రభావం:అడవి స్నానం చేయడం వల్ల నిరాశ, ఆందోళన, కోపం, అలసట తగ్గుతాయి. ఇది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను సక్రియం చేయడం ద్వారా శరీరం విశ్రాంతి ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది. మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు మీరు మంచి నిద్రను పొందుతారు. తైవాన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో, 2 గంటల అటవీ స్నానం తర్వాత వ్యక్తుల హృదయ స్పందన రేటు, రక్తపోటు తగ్గడం, అలాగే భావోద్వేగాల్లో ప్రశాంతమైన మార్పు కనిపించిందని అధ్యయనం వెల్లడించింది.అటవీ స్నానం చేయడానికి సరైన మార్గం:ఈ పద్ధతికి ప్రత్యేక శిక్షణ అవసరం లేదు. కానీ, కొన్ని దశలను అనుసరించడం ముఖ్యం.1. స్థాన ఎంపిక:దట్టమైన అడవిని, పచ్చని ప్రాంతాన్ని లేదా నిశ్శబ్ద ఉద్యానవనాన్ని ఎంచుకోండి. అటవీ వాతావరణంలో ఫైటోన్‌సైడ్‌లు ఆరోగ్యానికి ముఖ్యమైన వనరులు.2. డిజిటల్ పరికరాలకు దూరంగా ఉండండి:సెల్‌ఫోన్‌లు, కెమెరాలు మొదలైన పరికరాలను ఆఫ్ చేయండి. ప్రకృతి శబ్దాలు, వాసనలు, దృశ్యాలపై దృష్టి పెట్టండి.3. లక్ష్యం లేకుండా నడవండి:లక్ష్యం వేగంగా నడవడం కాదు. నెమ్మదిగా, ప్రశాంతంగా నడవండి. ప్రకృతి అనుభవాన్ని గ్రహించండి. సమయం, దూరం లేదా లక్ష్యాన్ని నిర్దేశించుకోకండి.4. ఇంద్రియాలను నిమగ్నం చేయండి:ఆకుల శబ్దం వినండి, పువ్వుల సువాసనను పీల్చుకోండి, చెట్ల బెరడును తాకండి, నేల చల్లదనాన్ని అనుభవించండి. ప్రతి క్షణం ప్రకృతితో సహవాసంలో ఉండండి.5. నిశ్శబ్దంగా కూర్చుని మనస్సును గమనించండి:అడవి మధ్యలో ప్రశాంతమైన ప్రదేశంలో కూర్చుని కొంత సమయం గడపండి. మనస్సులో తలెత్తే భావాలను ఆశించకుండా గమనించండి. ఇది ధ్యాన విశ్రాంతిని అందిస్తుంది.అటవీ స్నానం వల్ల ఎవరు ప్రయోజనం పొందవచ్చు?ఒత్తిడితో కూడిన నగర జీవితాన్ని గడుపుతున్నవారు, నిద్రలేమి, అధిక రక్తపోటు లేదా ఆందోళనతో బాధపడేవారు లేదా శారీరక, మానసిక అలసట నుండి ఉపశమనం పొందాలనుకునే వారు ఈ పద్ధతి నుండి ప్రయోజనం పొందవచ్చు. వయస్సు అడ్డంకులు లేవు %-% పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొనవచ్చు.సహజ చికిత్సలో కొత్త కోణం:ఆధునిక జీవితంలో వేగవంతమైన పని ఒత్తిడి మధ్య మనశ్శాంతిని కోల్పోయిన మనుషులకు, ప్రకృతికి మధ్య సంబంధాన్ని అటవీ స్నానం పునరుద్ధరిస్తుంది. జపాన్‌లో పుట్టిన ఈ ఆచారం ఇప్పుడు అమెరికా, యూరప్, భారతదేశం అంతటా వ్యాపిస్తోంది. ప్రకృతి సమక్షంలో కొన్ని గంటలు గడపడం వల్ల శరీరం, మనస్, ఆత్మ ఉత్తేజితమవుతాయి.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో

# నీళ్లు తాగితే ఏమవుతుందో తెలిస్తే అవాక్కే..



ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరం నుంచి విషపదార్థాలను, హానికరమైన క్రిములను తొలగిస్తుంది. శరీరంలోని కొవ్వును కరిగించి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థలోని ఎంజైమ్‌లను చురుకుగా చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే ఏమవుతుందో తెలిస్తే అవాక్కే.. మన శరీరానికి నీరు ఎంత ముఖ్యమో తెలిసిందే. క్రమం తప్పకుండా సరైన మొత్తంలో నీరు తాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. నీరు శరీరాన్ని డీటాక్సిఫై చేయడానికి సహాయపడుతుంది. అయితే ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల మన శరీరానికి ఎలాంటి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గోరువెచ్చని నీరు %-% 5 అద్భుత ప్రయోజనాలుశరీరాన్ని శుభ్రపరుస్తుందిప్రతిరోజూ ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంలోని అన్ని భాగాలు విషాన్ని తొలగిస్తాయి. గోరువెచ్చని నీరు శరీరంలోని హానికరమైన పదార్థాలు, క్రిములు మొదలైన వాటిని బయటకు పంపడంలో సహాయపడుతుందిబరువు తగ్గడానికి ..గోరువెచ్చని నీరు త్రాగడం వలన శరీరంలోని అవాంఛిత కొవ్వు కరుగుతుంది. నిరంతరంగా దీనిని తాగడం వల్ల మూడవ రోజు నుంచే మీ బరువులో గణనీయమైన తేడా కనిపించడం ప్రారంభమవుతుందని వైద్యులు సూచిస్తున్నారు.జీర్ణవ్యవస్థను బలోపేతంఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో ఉండే ప్రయోజనకరమైన ఎంజైమ్‌లు చురుకుగా అవుతాయి. దీని ఫలితంగా జీర్ణక్రియ వేగంగా మెరుగ్గా జరుగుతుంది.ఒత్తిడిని తగ్గించిఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల హైడ్రేషన్ నివారించబడుతుంది. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. శరీరం నుండి ఒత్తిడిని తొలగిస్తుంది. అలాగే, మనసుకు విశ్రాంతి లభిస్తుంది. శరీరానికి సహజ శక్తి అందుతుంది.చర్మాన్ని కాంతివంతం చేస్తుందిఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది ముఖంపై వచ్చే మొటిమలు, చర్మంపై ఉన్న మచ్చలు, ముడతలను కూడా తొలగించడంలో సహాయపడుతుంది.

# జ్ఞాపకం ఉంచుకోండి



మారుతున్న జీవనశైలి, స్మార్ట్ ఫోన్‌ల అతివాడకం.. పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపుతున్నది. వాళ్ల జ్ఞాపకశక్తిని హరిస్తున్నది. ఫలితంగా. చదువులోనూ వెనకబడే ప్రమాదం ఉంటుంది. ఈ విషయంలో సరిగా స్పందించకుంటే.. భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే.. పిల్లల్లో జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్నారుల ఆసక్తులు, వారి ఇష్టాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారి ఆలోచనా శక్తిని పెంచేందుకు ప్రయత్నించాలి. కొత్త కొత్త విషయాలను నేర్పించాలి. అప్పుడు వాళ్ల మెదడు కూడా మరింత క్రియాశీలకంగా పనిచేస్తుంది. ధ్యానం, యోగా చేయడాన్ని చిన్నతనం నుంచే అలవాటు చేయాలి. ఇవి పిల్లల్లో ఏకాగ్రతను పెంచుతాయి. జ్ఞాపకశక్తినీ మెరుగుపరుస్తాయి. రెండేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లల్లో ఉండే ఆలోచనా పద్ధతిని 'మ్యాజికల్ థింకింగ్'గా వ్యవహరిస్తారు. వీరు రోజంతా ఏవేవో ప్రశ్నలు అడుగుతూనే ఉంటారు. వారి ప్రశ్నలకు తల్లిదండ్రులు, టీచర్లు.. ఓపికతో సమాధానం చెప్పాలి. ప్రతి విషయాన్నీ ఉదాహరణలతో వివరించాలి. చిన్నారులతో ఎక్కువ సమయం గడపాలి. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. పేరెంట్స్‌తో గడిపే నాణ్యమైన సమయం.. చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరగడానికి తోడ్పడుతుంది. వారితో మాట్లాడటం, వారితో కలిసి ఆటలు ఆడటం వల్ల గ్యాడ్జెట్స్‌కు డిస్‌కనెక్ట్ అవుతారు. తల్లిదండ్రులతో మరింత కనెక్ట్ అవుతారు. పిల్లలు తమ పాఠాలను అర్థం చేసుకోవడానికి అవసరమైన సమయాన్ని ఇవ్వాలి. ఏదైనా కొత్త విషయం నేర్చుకునేటప్పుడు వారిపై ఎలాంటి ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. పిల్లల ఉత్సుకతను ప్రోత్సహించాలి. కొత్త విషయాలను నేర్చుకోవడంలో వారిని ఉత్సాహపర్చాలి. కంటినిండా నిద్ర.. పిల్లల్లో జ్ఞాపకశక్తిని బలోపేతం చేస్తుంది. వాళ్లు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల పాటు నిద్రపోయేలా చూడాలి. అందుకోసం ప్రత్యేక షెడ్యూల్ రూపొందించాలి. పిల్లల మెదడుకు పదును పెట్టే ఆటలు ఆడించాలి. చెస్ నేర్పించడంతోపాటు పజిల్స్, సుడోకు, ఆప్టికల్ ఇల్యూషన్స్, క్రాస్‌వర్డ్ పజిల్స్, పిక్చర్ పజిల్స్ వంటివి సాల్వ్ చేయనివ్వాలి. దీనివల్ల పిల్లల మెదడు మరింత చురుకుగా మారుతుంది. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.

### చాప కింద నీరులా విస్తరిస్తున్న
# ఫ్యాటీ లివర్ ఏం చేయాలి




మన శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో లివర్ కూడా ఒకటి. లివర్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో, శరీరానికి శక్తిని అందించడంలో, వ్యర్థాలను బయటకు పంపడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అయితే ప్రస్తుత తరుణంలో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్య బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే ఢిల్లీలో ప్రతి ఇద్దరిలో ఒక్కరికి ఫ్యాటీ లివర్ సమస్య ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఫ్యాటీ లివర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు అంటున్నారు. అయితే అసలు ఫ్యాటీ లివర్ ఎందుకు వస్తుంది, ఇది వచ్చేందుకు అసలు కారణాలు ఏమిటి.. అన్న వివరాలను వైద్యులు చెబుతున్నారు.

**లివర్‌లో పేరుకుపోయే కొవ్వు..**

మనం ఆహారం తిన్నప్పుడు దాన్ని శరీరం ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్‌గా లివర్ విడగొడుతుంది. ఈ క్రమంలో లివర్ శరీరానికి శక్తిని అందిస్తుంది. శరీర అవసరాలకు సరిపోగా మిగిలిన పోషకాలతో లివర్ హార్మోన్లు, ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఇంకా పోషకాలు మిగిలిపోతే లివర్ వాటిని కొవ్వుగా మార్చి నిల్వ చేసుకుంటుంది. అయితే శరీర అవసరాల కన్నా ఎక్కువ శక్తిని ఇచ్చే ఆహారాలను తింటే శరీరానికి క్యాలరీలు అధికంగా లభిస్తాయి. అవన్నీ లివర్‌లో కొవ్వుగా మారుతాయి. దీర్ఘకాలంలో ఇది ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

**శరీరం ఇచ్చే సంకేతాలు..**

లివర్‌లో 5 శాతం కొవ్వు ఉంటే దాన్ని స్టేజ్ 1 ఫ్యాటీ లివర్ డిసీజ్‌గా చెబుతారు. అదే 50 శాతం దాటితే దాన్ని అడ్వాన్స్‌డ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. ఈ స్టేజ్‌కు వస్తే సాధారణంగా లివర్ పనిచేయదు. అది క్యాన్సర్ లేదా లివర్ సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. దీంతో పరిస్థితి ప్రాణాంతకం అవుతుంది. కనుక లివర్ లో ఫ్యాట్ పేరుకుపోయినప్పుడు అది ఇచ్చే సంకేతాలను బట్టే మనం జాగ్రత్త పడాల్సి ఉంటుంది. దీంతో లివర్ క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. లివర్‌లో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే శరీరం మనకు పలు సంకేతాలను ఇస్తుంది.

**నిర్లక్ష్యం వద్దు..**

లివర్‌లో కొవ్వు ఎక్కువగా ఉంటే తీవ్రమైన అలసట ఉంటుంది. సడెన్‌గా బరువు తగ్గిపోతారు. పొట్టలో అసౌకర్యంగా, నొప్పిగా ఉంటుంది. నీరసం ఎక్కువగా వస్తుంటుంది. ఎక్కువగా ఆందోళన, కంగారు ఉంటాయి. కొందరికి కామెర్లు కూడా అవుతాయి. అలాంటప్పుడు చర్మం పసుపు రంగులోకి మారుతుంది. కళ్లు కూడా పసుపు రంగులోకి మారి కనిపిస్తాయి. అలాగే చర్మంపై దురదలు, దద్దుర్లు వస్తుంటాయి. మూత్రం ముదురు గోధుమ రంగులో వస్తుంటుంది. పొట్ట ఉబ్బిపోయి కనిపిస్తుంది. కొందరికి వాంతులు, విరేచనాలు కూడా అవుతాయి. కనుక ఈ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాంతకం కాకుండా బయట పడవచ్చు.

**ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి..**

లివర్‌లో కొవ్వు పేరుకుపోవడం అనేది సాధారణంగా అస్తవ్యస్తమైన జీవన విధానం వల్లే వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. లేదా డయాబెటిస్ ఉన్నవారికి, మద్యం ఎక్కువగా సేవించేవారికి, పొగ తాగేవారికి కూడా వస్తుందని అంటున్నారు. అధిక బరువు ఉన్నా కూడా ఫ్యాటీ లివర్ వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అయితే ఫ్యాటీ లివర్ వచ్చిన వారు డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకోవడంతోపాటు ఆహారంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుంది. జంక్ ఫుడ్స్, నూనె పదార్థాలను మానేయాలి. మద్యం సేవించరాదు, పొగ తాగరాదు. తాజా ఆకుకూరలు, పండ్లు, నట్స్ తినాలి. ఈ జీవనశైలిని పాటిస్తే ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడతారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానానికి బాంబు బెదిరింపు



శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్‌ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్‌ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# ఆనవాళ్లు చెరిపేద్దామా?



మా ఊరి రాంరెడ్డి రోజు లాగానే మొన్న రాత్రి కూడా టీవీ చూస్తున్నడు. తనకు ఇష్టమైన ఆంధ్ర దీపం చానల్ పెట్టిండు. 'తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుంట చేస్తా'నని తన ప్రియతమ నాయకుడు శపథం చేయడాన్ని రాంరెడ్డి చూసిండు. అప్పటికే ఊరిలోని బెల్టుషాపులో చీపులిక్కర్ తాగిన ఆయన తాను కూడా ఈ మహాయజ్ఞంలో సమిధ కావాలని బలంగా నిశ్చయించుకున్నాడు. ఆ తర్వాత నిద్రలోకి జారుకున్నాడు. పొద్దున లేవగానే రాత్రి చేసిన శపథం రాంరెడ్డికి గుర్తుకొచ్చింది. ఈ రోజు ఎట్లయిన సరే కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేసుడేనని మనసులో గట్టిగా అనుకున్నడు. ముందుగాల రెడీ అవుదామని.. పండ్ల పుల్ల కోసం ఇంటి బయట ఉన్న వేప చెట్టు దగ్గరకి పోయిండు. అక్కడ హరితహారం కార్యక్రమంలో నాటిన చెట్లలో ఆయనకు కేసీఆర్ కనిపించిండు. ఇన్ని కోట్ల చెట్లు ఎట్లా పీకాలె, కేసీఆర్ ఆనవాళ్లను ఎట్లా చెరిపేయాలో రెడ్డి సాబ్‌కు అర్థం కాలె! పండ్ల పుల్ల వేసుకొని ఇంటి మూలమలుపులకు వెళ్లేసరికి పాడుబడ్డ బోరింగ్‌ను చూడంగనే కాంగ్రెస్, టీడీపీ హయాంలో దాని పూర్వవైభవం గుర్తుకొచ్చింది. బిందెడు నీళ్ల కోసం తమ వాడలోని ఆడవాళ్లు కొట్టుకొని పోలీస్ స్టేషన్‌కు పోయిన విషయం యాదికొచ్చింది. ఇప్పుడు ఎవరి ఇండ్లల్లో వాళ్లు నీళ్లు పట్టుకుంటున్నరు. ఆ మిషన్ భగీరథ నీళ్లలో మళ్లీ కేసీఆర్ కనిపించిండు రాంరెడ్డి సాబ్‌కు. చెరువు కింది పొలానికి నీళ్లు పెడదామని బయల్దేరిన రెడ్డి సాబ్‌కు మిషన్ కాకతీయ పథకంలో బాగు చేసిన చెరువు నిండుకుండలా స్వాగతం పలికింది. ఆ చెరువులోనూ కేసీఆర్ కనిపించిండు. చెరువులో వలలు వేసి ఒక్కొక్కటి 10 కిలోలు పెరిగిన చేపలు పట్టి మురిసిపోతున్న మత్స్యకారుల ముఖంలోనూ కేసీఆరే.. చెరువు కట్టపై పెరిగిన ఈత వనంలో కేసీఆరే.. పోయేటప్పుడు ఆయనకు ఎదురొచ్చిన గొర్ల మంద మేపుతున్న వ్యక్తిలో కూడా కేసీఆరే కనిపించిండు రెడ్డి సాబ్‌కు. తన పొలంలో మోటరు సాలు జేస్తుంటే.. కాంగ్రెస్, టీడీపీ హయాంలో దొంగ రాత్రి కరెంటు పెట్టబోయి పాము కాటుకు గురై చనిపోయిన పాలేరు మల్లయ్య యాదికొచ్చిండు. పొలానికి వస్తున్న 24 గంటల ఉచిత కరెంటు కేసీఆర్ పుణ్యమేనని గుర్తు జేసుకుండు. అప్పట్లో ఎకరం పారించని తన బాయి ఇయ్యాళ కాళేశ్వరం పుణ్యమాని భూగర్భ జలాలు పెరిగి, 5 ఎకరాలు పారిస్తున్న విషయం తెలిసొచ్చింది. అక్కడా కేసీఆరే. మొన్నటివరకు పెట్టుబడికి రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ పచ్చని పంటలో కనిపించిండు. దొడ్డు వడ్లు కొనబోమని కేంద్రం అంటే.. 'మా రైతుల వడ్లు మేమే కొంట'మని అన్నదాతను ఆదుకున్న కేసీఆర్ గుర్తుకొచ్చిండు రెడ్డి సాబ్‌కు. ఇంటికి వచ్చే తోవలో గడ్డం చేయించుకోవడానికి పోతే రెండు ఫ్యాన్లకు ఫ్రీగా అందుతున్న కరెంటులోనూ కేసీఆర్ ఉన్నడు. ఇంటికి వస్తే నాడు కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీర కట్టుకున్న పటేలమ్మ కనిపించింది. బావతో గొడవపడి ఇంటిమీద ఉన్న చెల్లెకు వస్తున్న ఒంటరి మహిళా పింఛన్ కూడా కేసీఆర్ ఇచ్చిందేనని యాదికి వచ్చి మనసు చలించిపోయింది రెడ్డి సాబ్‌కు. స్నానం చేసుకొని అంగీ ఇస్త్రీ చేయించుకోవడానికి వెళ్తే బొగ్గుల ఇస్త్రీ పెట్టెకు బదులు వాడుతున్న కరెంటు పెట్టెలో కూడా కేసీఆర్ కనిపించిండు. కొడుకును బడిలో దించడానికి పోతే 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా నూతన సొగబులు దిద్దుకున్న బడి కనబడ్డది. కొడుకు మధ్యాహ్నం తింటున్న సన్న బువ్వలో కేసీఆర్ కనిపించిండు. తన పెద్ద బిడ్డ చదువుకుంటున్న గురుకుల పాఠశాలలో కూడా కేసీఆర్ ఆనవాళ్లే ఉన్నయి. భూమి రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ ఆఫీసుకు పోయిన రెడ్డి సాబ్‌కు తమ ఊరిని కేసీఆర్ సర్కార్ మండలం కేంద్రంగా చేసిన విషయం యాదికొచ్చింది. గతంలో భూముల రిజిస్ట్రేషన్ కోసం సమర్పించుకున్న ముడుపులు గుర్తుకొచ్చినయి. ఏ ఇబ్బంది లేకుండా నేడు జరుగుతున్న రిజిస్ట్రేషన్, కొత్త పాస్‌బుక్‌లో కేసీఆర్ దర్శనమిచ్చిండు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి తారుతో వేసిన డబుల్ రోడ్డులో కేసీఆర్ మెరుస్తున్నడు. నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ ఆఫీసులో కేసీఆరే కనిపిస్తున్నడు రెడ్డి సాబ్‌కు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి అరుగుపై కూర్చొని బీడీలు చుడుతూ కొంతమంది మహిళలు కనిపించారు. బీడీలు చుడుతూ వాళ్లు పొందుతున్న పింఛన్‌లోనూ కేసీఆర్ ఉన్నడు. తన తల్లికి వస్తున్న వృద్ధాప్య పింఛన్‌లోనూ కేసీఆర్ కనిపిస్తున్నడు రెడ్డి సాబ్‌కు. తండ్రి చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పుడు ఏ పైరవీ లేకుండానే ఇంటికొచ్చిన రూ.5 లక్షల రైతుబీమా రెడ్డి సాబ్‌కు యాదికొచ్చింది. సైరన్ మోగిస్తూ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసుల ఇన్నోవా వాహనంలోనూ కేసీఆర్ ఆనవాళ్లు కనిపించినయి. ఇంటి బయట తళతళ మెరుస్తున్న ఎల్ఈడీ వీధి దీపాల్లోనూ కేసీఆర్ ఉన్నడు. 24 గంటలు నాణ్యమైన కరెంటు రావడంతో తన ఇంట్లో మూలకు పడిన ఇన్వర్టర్‌లో కేసీఆర్ కనిపించిండు రెడ్డి సాబ్‌కు. అంతలోనే రెడ్డి సాబ్‌కు తన తమ్ముడు ఫోన్ జేసిండు. కేసీఆర్ హయాంలోనే బాగుండేదని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ వల్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయని, హైదరాబాద్‌లో అనేక కంపెనీలు కొలువయ్యాయని, తద్వారా లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ నిర్వాకం వల్ల శాంతిభద్రతలు క్షీణించి, పెట్టుబడులు రాక, ఉన్న ఐటీ ఉద్యోగం కూడా ఊడిందని ఆవేదనచెందిండు. దీంతో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం సాధ్యం కాదని, రెడ్డి సాబ్‌కు అర్థమైంది. 'ఒరేయ్ తమ్ముడు! తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ ఆనవాళ్లు ఉంటాయి. యూట్యూబ్ చానళ్లు, కుహనా మేధావుల మాటలు విని మోసపోయి ఇప్పుడు గోసపడుతున్నం' అని చెప్పుడు రాంరెడ్డి వంతైంది.

# అనువాదం మేడ్ ఈజీ..



వచ్చేదంతా హాలిడేస్ సీజన్. కచ్చితంగా టూర్లు ప్లాన్ చేస్తుంటాం. అయితే, అందరికీ అన్ని భాషలు తెలియాలని రూల్ లేదు. సో.. అలాంటప్పుడు పర్యటించే ప్రాంతంలో ఏ భాష మాట్లాడినా మనం అర్థం చేసుకోవాలంటే? ఏముందీ.. ఓ ట్రాన్స్‌లేటర్‌ని పెట్టుకుంటే సరిపోతుంది. లేదంటే.. లోకల్‌గా ఉండే గైడ్‌ని ఆశ్రయిస్తే సరిపోతుంది అంటారా? అయితే, మీరు టెక్నికల్‌గా చాలా వెనకబడి ఉన్నట్టే. ఎందుకంటే.. చేతిలో స్మార్ట్‌ఫోనే ఉత్తమ అనువాదకుడిగా మారిపోయింది. అందుకు మీ ఫోన్ లో 'గూగుల్ ట్రాన్స్‌లేటర్' యాప్ ఉంటే చాలు. ఒకవేళ లేకపోతే యాప్‌ని ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేయండి. దాంట్లోని ప్రధాన ఆప్షన్స్ వాడుకుని ఇట్టే అనువాదం చేయొచ్చు. ఇంతకీ ఏంటా ఆప్షన్స్? ఎలా వాడుకోవాలో కాస్త వివరంగా తెలుసుకుందాం. ఇద్దరి మధ్య సాగే మాటల బదిలీనే సంభాషణ. మన భాష ఎదుటి వ్యక్తికి రాకపోయినా, ఆ వ్యక్తి భాష మనకు అర్థం కాకపోయినా.. ఆ సంభాషణ ఫలవంతంగా సాగదు. ఇలా భాష రాని వ్యక్తులు భావాలు పంచుకోవడానికి గూగుల్ ట్రాన్స్‌లేట్ యాప్‌లో ప్రత్యేకమైన ఆప్షన్ ఉంది. అదే 'కన్వర్సేషన్'. యాప్‌ని ఓపెన్ చేయగానే ఎడమవైపు కింది భాగంలో ఈ ఆప్షన్ కనిపిస్తుంది. ట్యాప్ చేసి మీకు కావాల్సిన రెండు భాషల్ని ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు మీరు తెలుగు, అవతలి వ్యక్తి తమిళం మాట్లాడతారు అనుకుంటే.. ఆ రెండు భాషల్ని స్క్రీన్ మీద సెట్ చేసుకోవాలి. దీంతో మైక్రోఫోన్ ఆటోమేటిక్‌గా యాక్టివేట్ అవుతుంది. ఇరువురి సంభాషణల్ని రియల్‌టైమ్‌లోనే వింటూ ట్రాన్స్‌లేట్ చేస్తుంది. స్పీకర్ బటన్‌పై నొక్కితే మీరు మాట్లాడేది తమిళంలో ఎదుటి వ్యక్తికి వినిపించొచ్చు. ఎదుటి వారు చెప్పేది తెలుగులోకి ట్రాన్స్‌లేట్



అవుతుంది. దీన్ని కావాలంటే మాన్యువల్‌గా కూడా చేయొచ్చు. ఒక్కో వాక్యాన్ని అనువాదం చేసుకుని.. ఎదుటివారికి వినిపించొచ్చు. ఎదుటి వారు మాట్లాడింది మన భాషలోకి ట్రాన్స్‌లేట్ చేసుకోవచ్చు.


**పదాలన్నీ చిట్టాగా..**

ఏ ప్రాంతానికి వెళ్లినా కొన్ని వాక్యాలు పదేపదే వాడాల్సి వస్తుంది. ఉదాహరణకు.. 'హలో అండీ.. నమస్తే!!, ఈ అడ్రస్ కాస్త చెబుతారా?, ఇక్కడ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుంది?, కాస్త పక్కకు జరుగుతారా?, వీటి ధరెంత?' ఇలా కొన్ని పదాలు పదే పదే పలకాల్సి వస్తుంది. ఈ క్రమంలో మీరు సందర్శించే ప్రాంతానికి చెందిన భాషలో కొన్ని మాటల్ని ముందే అనువదించి సేవ్ చేసుకోవచ్చు. కొన్నిసార్లు ఆ పదాల్ని పలకడం కూడా కష్టం అవుతుంది. అందుకే.. ఆయా మాటల్ని బుక్‌మార్క్ చేసిపెట్టుకోవడం ద్వారా సులభంగా వాటిని వాడేయొచ్చు. అందుకు ఏం చేయాలంటే.. ఒక్కో వాక్యాన్ని ట్రాన్స్‌లేట్ చేసుకుని వాటి పక్కనే కనిపించే 'స్టార్ట్'ని ట్యాప్ చేసి మార్క్ చేయొచ్చు. ఇలా మార్క్ చేసిన వాటిని ఎప్పుడైనా ఓ జాబితాగా యాక్సెస్ చేయొచ్చు. అందుకు గూగుల్ ట్రాన్స్‌లేట్ హోం స్క్రీన్‌పై కనిపించే 'స్టార్ట్' ట్యాప్ చేస్తే సరిపోతుంది. ఒకవేళ ఏదైనా టెక్ట్స్ కంటెంట్‌ని కావాల్సిన లాంగ్వేజ్‌లోకి ట్రాన్స్‌లేట్ చేయాలంటే? 'ఎంటర్ టెక్ట్స్' బాక్స్‌లో చేయొచ్చు. కంపోజింగ్ లేదా కాపీ, పేస్ట్ ద్వారా మేటర్‌ని తీసుకుని కావాల్సిన భాషలోకి అనువాదం చేసుకునే వీలుంది. ఇంకా కావాలంటే.. చేతి రాతతో రాసిన అక్షరాల్ని అనువాదం చేసే వీలుంది. అందుకు ఎంటర్ టెక్ట్స్ పక్కన కనిపించే పెన్సిల్ ఐకాన్ ట్యాప్ చేయాలి. 'రైట్ హియర్' బాక్స్‌లో వేలుతోగానీ, ట్కస్టైలస్‌తోగానీ మీకు కావాల్సింది రాస్తే.. అది ట్రాన్స్‌లేట్ అవుతుంది.

**స్కాన్ చేస్తే సరి..**

కొత్త ప్రాంతాలు తిరిగే క్రమంలో అక్కడ కనిపించే వాల్ పోస్టర్లు, నోటీస్ బోర్డులు, హోటల్ మెనూ.. ఇలా మనకు ఎదురుపడే వాటిని ఇట్టే ట్రాన్స్‌లేట్ చేసి అర్థం చేసుకోవాలంటే? సింపుల్.. గూగుల్ ట్రాన్స్‌లేట్‌లోని 'లెన్స్'ని వాడొచ్చు. మీరేదైనా మెనూని తీసుకుని ట్రాన్స్‌లేట్ యాప్‌లోని కెమెరా ఆప్షన్ ఓపెన్ చేయండి. అప్పుడే మీకో మ్యాజిక్ కనిపిస్తుంది. చేతిలో మీరు పట్టుకున్న మెనూపై కెమెరాని ఉంచితే చాలు. అది ఫోన్ స్క్రీన్‌పై మీరు ఎంపిక చేసుకున్న భాషలోకి మారిపోతుంది. అందుకు అనువుగా అనువాదం చేయాల్సిన రెండు భాషల్ని ఎంచుకోవాలి. అంతేకాదు.. అప్పటికే మీరు ఫొటోలు తీసిన బ్యానర్లు, పాంప్లెట్‌లను కూడా ఫొటో గ్యాలరీ నుంచి సెలెక్ట్ చేసుకుని ట్రాన్స్‌లేట్ చేయొచ్చు. ఫొటోను సెలెక్ట్ చేసిన మరుక్షణం అనువాదం అయిపోతుంది. ఇదే మాదిరిగా షాపింగ్‌లోనూ చేయొచ్చు. అంతేకాదు.. డ్రైవింగ్‌లో రోడ్డుపై ఉన్న సైన్ బోర్డులు, ఊర్ల పేర్లు అర్థం కాకపోతే.. కెమెరా ఆప్షన్‌లో దాగున్న గూగుల్ లెన్స్ వాడి అర్థం చేసుకోవచ్చు.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!



మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్'



ప్రముఖమైంది. దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు. మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి. సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే. ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ–వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.

**వృద్ధాప్యం భారం కావొద్దు..**

గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది. దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి.

# టాలీవుడ్ లో సత్తా చాటుతున్న తెలుగమ్మాయి!



మిగతా భాష ఇండస్ట్రీలతో పోల్చుకుంటే టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువగా ఇస్తారని.. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై తమ గొంతును వినిపించారు. ముఖ్యంగా అంజలి, అనన్య నాగళ్ళ ఇలా ఎంతోమంది తెలుగు హీరోయిన్స్ సత్తా చాటే ప్రయత్నం చేశారు కానీ సొంత భాషలో అవకాశాలు రాకపోవడంతో పరాయి భాషలో అవకాశాలు అందుకొని.. అక్కడ స్టార్ హీరోయిన్ లుగా చలామణి అవుతున్నారు. కానీ ఇప్పుడిప్పుడే తెలుగు హీరోయిన్లు కూడా టాలీవుడ్ లో సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బేబీ సినిమాతో సంచలనం సృష్టించి అందరి దృష్టిని ఆకట్టుకుంది వైష్ణవి చైతన్య. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో తెలుగమ్మాయి కూడా వచ్చి చేరింది. ఆమె శివాని నాగారం. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' అనే సినిమాతో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. అసలు విషయంలోకి వెళ్తే... షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ మొదలుపెట్టి ఇప్పుడు బిగ్ స్క్రీన్ లో సత్తా చాటుతూ ముందుకు వెళ్తోంది హైదరాబాదీ అమ్మాయి. ప్రస్తుతం 90స్ బయోపిక్ ఫేమ్ మౌళి సరసన లిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయని పాత్ర పోషించి యువ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు పెద్ద పెద్ద స్టార్ సెలబ్రిటీల చిత్రాలకు పోటీగా నిలిచి స్వదేశీ ప్రతిభ బలంగా నిలబడగలదు అని నిరూపించింది ఈ ముద్దుగుమ్మ. విషయంలోకి వెళ్తే.. సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాకు పోటీగా అనుష్క 'ఘాటీ' , శివ కార్తికేయన్ 'మదరాసి' చిత్రాలు విడుదలయ్యాయి. ఈ ఇద్దరి బడా సెలబ్రిటీల చిత్రాలను కూడా వెనక్కి నెట్టి రూ.12 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది ఈ సినిమా.దీంతో టాలెంట్ ఉంటే ఏ భాషలో అయినా సత్తా చాటవచ్చు అని మరొకసారి తెలుగమ్మాయి నిరూపించింది అంటూ పలువురు ఈమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈమె ఎవరు? ఈమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? అనే విషయాలు కూడా ఆరా తీస్తున్నారు.. శివాని నాగారం విషయానికి వస్తే.. ఈమె నటి మాత్రమే కాదు క్లాసికల్ డాన్సర్ అలాగే గాయని కూడా..

1988 హైదరాబాదులో పుట్టిన ఈమె చిన్నప్పటి నుంచే కూచిపూడి నేర్చుకుంది. విల్లా మేరీ కాలేజీలో కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన ఈమె.. 'అంతర్గత' అనే షార్ట్ ఫిలిమ్ తో నటిగా మారింది. ఇక 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఇంస్టాగ్రామ్ లో ఈ మెసేజ్ చేసిన ఫోటోలు చూసిన దర్శకులు 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్' చిత్రంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత జాతి రత్నాలు సినిమాలో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. సంగీతంలో ప్రావీణ్యం ఉన్న ఈమె ఖాళీ సమయంలో పిల్లలకు మ్యూజిక్, డాన్స్ నేర్పిస్తూ ఉంటుంది . అలాగే తమ్ముడితో కలిసి పాటలు పాడుతూ.. అటు సోషల్ మీడియాలో కూడా వీటిని పోస్ట్ చేస్తూ భారీ పాపులారిటీ అందుకుంది. ప్రస్తుతం సుహాస్ తో కలిసి ' హే భగవాన్'



అనే సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. మొత్తానికి అయితే సరైన పాత్ర పడి అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె శ్రీ గౌరీ ప్రియ, వైష్ణవి చైతన్య వంటి కొత్త తరం తెలుగు హీరోయిన్ల జాబితాలో చేరి పోయిందని చెప్పవచ్చు.



## శత్రువులా చూస్తున్నారంటూ మోహన్ లాల్ ఆవేదన!

మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు సొంతం చేసుకున్న మోహన్ లాల్.. ఇప్పుడు తనను చాలామంది శత్రువులుగా చూస్తున్నారంటూ ఆవేదన పడుతూ మాట్లాడిన మాటలు అభిమానులకు మింగుడుపడడం లేదు. అసలు విషయంలోకి వెళ్తే.. మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో జస్టిస్ హేమా కమిటీ.. లైంగిక వేధింపులకు సంబంధించిన నివేదిక సమర్పించిన తర్వాత కొంతమంది.. తనపై, తన కమిటీ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా తమను శత్రువుల చూస్తున్నారని పేర్కొన్నారు.. ఇదే విషయంపై మోహన్ లాల్ మాట్లాడుతూ..

"అధ్యక్షుడు అనేది ఒక పదవి మాత్రమే. ఏదైనా సమస్య వస్తే అధ్యక్షుడు ఒక్కడే కారణం కాదు. కానీ ఈ విషయం తెలియక నాపై చాలామంది శత్రుత్వం పెంచుకున్నారు. నిజానికి ఎందుకు నన్ను ఒక శత్రువులా చూస్తున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదు. నాతో పాటు రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీలోకి వస్తారా? లేదా? అన్నది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయం. కానీ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ను ఎంచుకోవడం ఒక గొప్ప విషయం.. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన ఎన్నో విషయాలు ఇప్పుడు ధైర్యంగా చర్చిస్తారు. "అమ్మ"కు సపోర్ట్ చేయడానికి ఎప్పుడూ నేను సిద్ధంగా ఉంటాను" అంటూ ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇకపోతే మలయాళ చిత్ర పరిశ్రమలో.. మహిళలు లైంగిక వేధింపులు ఎక్కువగా ఎదుర్కొంటున్నామంటూ జస్టిస్ హేమ కమిటీలో వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ (అమ్మ) అప్పటి అధ్యక్షుడు మోహన్ లాల్ కూడా రాజీనామా చేశారు. అదే సమయంలో ఆయనతో పాటు మొత్తం 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలకమండలి కూడా తమ పదవుల నుంచి వైదొలిగారు. ఆ తర్వాతనే ఈ ఏడాది ఎన్నికలు జరగగా శ్వేతా మేనన్ అధ్యక్షురాలిగా ఎన్నికయింది. అంతేకాదు 30 ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఇక తాను తన పదవికి రాజీనామా చేసినా అమ్మకి మాత్రం ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు మోహన్ లాల్. మోహన్ లాల్ సినీ కెరియర్ విషయానికి వస్తే.. మలయాళం సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈయన ఇటీవల హృదయపూర్వం సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పటికే రూ.50 కోట్ల క్లబ్ లో చేరిన ఈ సినిమా త్వరలో రూ.100 కోట్ల క్లబ్లో కూడా చేరబోతుందని సమాచారం. అలాగే మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో రూ.100 కోట్ల క్లబ్లో చేరిన తొలి హీరోగా మోహన్ లాల్ రికార్డు సృష్టించడమే కాకుండా ఇటీవల వచ్చిన %ూ%2: ఎంపురాన్, తుడురమ్ చిత్రాలతో కూడా వరుసగా రూ.50 కోట్ల క్లబ్లో చేరి వరుసగా హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. ఇక మరొకవైపు టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో దోస కింగ్ బయోపిక్ లో చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.. ప్రస్తుతం వృషభ అనే సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే.

# కిష్కింధపురిలో ఆ రిఫరెన్సులు?



: రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అదే కిష్కింధపురి. శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ సినిమా హార్రర్ థ్రిల్లర్ జానర్ లో తెరకెక్కింది. కౌశిక్ పెగిల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించారు. రెగ్యులర్ హార్రర్ సినిమాల్లా కాదు ఇప్పటికే ప్రోమోలు, టీజర్, ట్రైలర్ ద్వారా మంచి హైప్ ను తెచ్చుకున్న కిష్కింధపురి హార్రర్ థ్రిల్లర్ జానర్ లోనే కొత్తగా తెరకెక్కిందని అంటున్నారు. ఈ సినిమా రెగ్యులర్ హార్రర్ సినిమాల మాదిరి కాకుండా అందులోని గ్రిప్పింగ్ స్టోరీ, అసాధారణ కథతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని అంటున్నారు. ఈ కథకు శ్రీనివాస్ ఎంతో ఇంప్రెస్ అయ్యారని, కథ విన్న తర్వాత ఆయనెలాంటి మార్పులు చెప్పలేదని తెలుస్తోంది. రామాయణం నుంచి స్ఫూర్తి పొంది అంతేకాదు, కిష్కింధపురి కథ రామాయణం నుంచి ఇన్స్పైర్ అయి తీసుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి కిష్కింధపురి అనే టైటిల్ వినగానే ఎవరికైనా ముందు గుర్తొచ్చేది రామాయణమే. కథ, సినిమాలోని చాలా అంశాలు రామాయణంకు కనెక్ట్ అయి ఉంటాయని కూడా అంటున్నారు. ఇప్పటికే రామాయణం నుంచి స్ఫూర్తి పొందిన సినిమాలు ఎన్నో వచ్చాయి. అలా వచ్చిన సినిమాలన్నీ ఆడియన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు కిష్కింధపురి కూడా ఆ సక్సెస్‌ఫుల్ మార్గాన్నే ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా కిష్కింధపురి చాలా రిచ్ గా కనిపిస్తోంది.

అందుకే చిత్ర యూనిట్ సినిమాపై అంత కాన్ఫిడెంట్ గా కనిపిస్తోంది. మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా పాజిటివ్ బజ్ తో రిలీజ్ కానుంది. మరి కిష్కింధపురి ఎలాంటి ఫలితాన్ని అందు కుంటుందో చూడాలి.



# ఆశలన్నీ ప్రభాస్ మీదే పెట్టుకుంది...!

: మలయాళి ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలంకు పైగా అయింది. అయితే ఇప్పటి వరకు ఒకటి రెండు సినిమాలు తప్ప పెద్దగా విజయాలను ఈమె సొంతం చేసుకోలేక పోయింది. హీరోయిన్గా ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలను అందించడంలో విఫలం అవుతున్నాయి. గత ఏడాది ఈమె నటించిన తంగలన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఫలితం తారుమారు అయింది, అంతే కాకుండా ఆ సినిమాలో ఈమె పోషించిన పాత్ర కారణంగా అసలు ఉందా లేదా అన్నట్లుగా కామెంట్స్ వచ్చాయి. ప్రస్తుతం మాళవిక మోహనన్ చేతిలో అరకొర సినిమాలు మాత్రమే ఉన్నాయి. అందులో ప్రభాస్‌తో నటిస్తున్న రాజాసాబ్ ఒకటి అనే విషయం తెల్సిందే. ప్రభాస్ రాజాసాబ్ మూవీలో ముగ్గురు ముద్దుగుమ్మలు ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్న విషయం తెలిసిందే. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్గా మాళవిక మోహనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈమె పార్ట్ షూటింగ్ పూర్తి అయిందని సమాచారం. రాజాసాబ్ ఈ ఏడాది ఆరంభంలో విడుదల కావాల్సి ఉండగా అనేక కారణాల వల్ల సినిమా వాయిదా పడుతూ వచ్చింది. మొదట ప్రభాస్ బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయింది, ఆ తర్వాత వీఎఫ్ఎక్స్ కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఈమధ్య కాలంలో ఎక్కువ సినిమాలు వీఎఫ్ఎక్స్ ఆలస్యం కారణంగా వాయిదా పడుతూ వస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాపై ఆశలు పెట్టుకుని మాళవిక మోహనన్ ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఆమె ఈ సినిమా విడుదల తర్వాతే తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని భావిస్తుందట. టాలీవుడ్లో మాళవిక మోహన్ ఎంట్రీ హీరోయిన్గా మాళవిక మోహన్ కి తెలుగులో మంచి ఎంట్రీ అని అంతా భావించారు. కానీ రాజాసాబ్ సినిమా ఆలస్యం కావడం వల్ల ఆమెకు ఎంత వరకు కలిసి వస్తుంది అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజాసాబ్ సినిమా విడుదలకు ముందే తమ సినిమాలో నటించాలి అంటూ పలువురు తెలుగు ఫిల్మ్ మేకర్స్ మాళవికను సంప్రదించారట. కానీ ఆమె మాత్రం ఇప్పటి వరకు తెలుగులో మరే సినిమాకు ఓకే చెప్పలేదు. రాజాసాబ్ సినిమా తర్వాత టాలీవుడ్‌లో తన క్రేజ్ అమాతం పెరగడం ఖాయం. కనుక అప్పుడు మంచి సినిమాల్లో ఆఫర్లు వస్తాయి అనే నమ్మకంతో ఆమె ఉంది. అందుకే ఆమె కొత్త సినిమాలను ఒప్పుకోవడం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కార్తీతో కలిసి సర్దార్ 2 మూవీలో ఇటీవల ఈమె మలయాళ మూవీ హృదయపూర్వక సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పెద్దగా ఆడలేదు. పైగా ఆ సినిమా వల్ల మలయాళంలో ఈమెకు చేతి వరకు వచ్చిన ఆఫర్ సైతం కోల్పోవాల్సి వచ్చింది అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. రాజాసాబ్ పూర్తి చేసిన మాళవిక మోహనన్ మరో వైపు సర్దార్ 2 సినిమాలో నటిస్తోంది. కార్తీ హీరోగా నటిస్తున్న ఆ తమిళ మూవీలో ఈమె ఏ మేరకు ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపించబోతుంది అనే విషయంలో క్లారిటీ లేదు. తమిళనాట ఈ అమ్మడికి ఉన్న గుర్తింపు నేపథ్యంలో అక్కడ నుంచి వరుస సినిమాలు వస్తాయని అంతా భావించారు. కానీ ఆమెకు అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు వస్తున్నట్లుగా లేవు. అందుకే ప్రస్తుతం చేతిలో సర్దార్ 2 సినిమా మాత్రమే ఉంది. టాలీవుడ్‌లో ఈమె మరిన్ని సినిమాలు చేయాలి అంటే రాజాసాబ్ హిట్ కావాల్సిందే. మరి మాళవిక పెట్టుకున్న ఆశలు ఎంత వరకు రాజాసాబ్ సినిమా నిలబెడుతుంది అనేది చూడాలి.

# బాహుబలి మాహిష్మతిని కొట్టేసేలా 30ఎకరాల్లో సెట్

: ముక్కుకు రింగు.. పచ్చబొట్టు.. పొడవాటి జడతో నేచురల్ స్టార్ నాని సర్ ప్రైజ్ ఇచ్చినప్పుడే ఇందులో ఏదో సంథింగ్ ఉందని అంతా ఊహించారు. ఇప్పటివరకూ నాని- శ్రీకాంత్ ఓదెల బృందం - ప్యారడైజ్ - టీజర్, పోస్టర్లతో చాలా మాయాజాలం సృష్టించింది. నాని తన కెరీర్ లో మునుపెన్నడూ లేనంతగా కండలు పెంచి ఆశ్చర్యపరిచాడు. తాను ఎంచుకున్న పాత్ర లుక్ కోసం కఠోరమైన శిక్షణ పొందాడు.

ఒక్క సినిమా కోసం రూపాల్ని మార్చే ఊసరవెల్లిలా మారాడు. ఈ సినిమా వచ్చే ఏడాది 26 మార్చిలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద స్క్రీన్లలో విడుదల కానుంది. ఆసక్తికరంగా స్పానిష్, ఇంగ్లీష్, బెంగాలీ సహా బహు భాషలలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ముందుకు సాగుతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకి అదనపు బలం కానుంది. ఆసక్తికరంగా ప్యారడైజ్ కోసం 30 ఎకరాల్లో బాహుబలి మాహిష్మతిని మించేలా సెట్ ని నిర్మిస్తున్నారని సమాచారం.

ఇది వినడానికి కొంత జోక్ గా అనిపించినా కానీ, టైమ్ పాస్ కోసం చెప్పడం లేదు. నాని ఈ చిత్రంలో ఒక అద్భుతమైన పాత్రలో నటిస్తున్నాడు. అతడు మురికివాడల నుంచి ఎదిగిన గొప్ప వ్యక్తిగా కనిపించబోతున్నాడు. అంటే.. దీనికోసం మురికివాడను సృష్టించాలి కదా! అందుకే %-%బాహుబలి ఆఫ్ స్లమ్స్%-% పాత్ర కోసం %-%మాహిష్మతి ఆఫ్ స్లమ్స్%-%ని హైదరాబాద్ ఔటర్ లోని 30 ఎకరాల్లో ఒక పెద్ద స్లమ్ సెట్ ని క్రియేట్ చేస్తున్నారని తెలుస్తోంది. మురికివాడల మధ్యలో ఒక భారీ వంపు ఉంటుంది. ఇది సినిమా పోస్టర్లలో, టీజర్ లో కనిపించింది. ఈ వంపు ప్రధాన పాత్ర సామ్రాజ్యానికి కేంద్రం. %--%ఈ సెట్ %-%బాహుబలి ఫ్రాంచైజీ నుండి మహిష్మతి సామ్రాజ్యం అంత పెద్దది%--% అని చెబుతున్నారు. ఇంతకుముందు విడుదలైన టీజర్‌లో మురికివాడల నుండి వచ్చి అధికారంలోకి వచ్చే పాత్రను నాని పోషిస్తున్నాడని స్పష్టంగా క్లారిటీ వచ్చేసింది. ట్రైలర్ తో మరింత హైప్ పెంచుతారనడంలో సందేహం లేదు. ప్రస్తుతం పెండింగ్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. - దసరా - లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని- శ్రీకాంత్ ఓదెల జోడీ ఈసారి ఏదైనా కొత్తగా ఏదైనా చేయాలని తపిస్తున్నారు. దానికోసం ఎంపిక చేసుకున్న కథాంశం కూడా భారీ కాన్వాసుతో కుదిరింది. ఈ చిత్రంలో నాని విభిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నాడు. నిర్మాతలు రాజీ లేని బడ్జెట్ ని వెచ్చించి ప్రామాణికతను సృష్టించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. నాని కెరీర్ లో ఈ చిత్రం మార్కెట్ పరంగా బెంచ్ మార్క్ ని సృష్టించనుందని

